
# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 249, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శనివారం - 23 - నవంబర్ - 2024


## రష్యా ఖండాంతర క్షిపణి ప్రయోగంతో ఉక్రెయిన్ అతలాకుతలం



రాజధాని కీవ్, ఒడెస్సా, డినిప్రోపెట్రోవిస్క్‌లలో

నిలిచిపోయిన విద్యుత్తు సరఫరా

అత్యవసర వస్తువుల సరఫరాపై తీవ్ర ప్రభావం

చీకట్లో భయంభయంగా గడుపుతున్న కోట్లాదిమంది

ఇటీవల ఉక్రెయిన్ దీర్ఘశ్రేణి క్షిపణి ప్రయోగంపై రష్యా సీరియస్

హెచ్చరించినట్లుగానే కీవ్‌పై విరుచుకుపడిన రష్యా

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..
## 10 మంది మావోయిస్టుల మృతి!



భెజ్జీ ప్రాంతంలో శుక్రవారం

తెల్లవారుజామున ఎన్‌కౌంటర్

ఒడిశా మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోకి

నక్సలైట్లు ప్రవేశిస్తున్నారనే

సమాచారంతో డీఆర్‌జీ ఆపరేషన్

ఎన్‌కౌంటర్ జరిగినట్లు ఎస్పీ కిరణ్

చవాన్ ధ్రువీకరణ

### భారత్ ఆగ్రహంతో దిగొచ్చిన కెనడా..
## దినపత్రిక కథనాలు ఊహాజనితమని కొట్టిపడేసిన ట్రూడో ప్రభుత్వం




ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య

ప్రణాళిక మోదీ, జైశంకర్, దోవల్‌కు

తెలుసంటూ కెనడా పత్రిక కథనం

భారత్ ఆగ్రహంతో వివరణ

ఇచ్చుకున్న కెనడా ప్రభుత్వం

నిజ్జర్ హత్య సహా మరే నేర చర్యల్లోనూ

వారి ప్రమేయం లేదని స్పష్టీకరణ

## అమెరికాలో కేసులు వాయిదా వేయించుకునే పరిస్థితి లేదు

: జగన్ ను ఉద్దేశించి గోరంట్ల బుచ్చయ్య చౌదరి



- రూ. 1,750 కోట్ల లంచం తీసుకోవడం జగన్ కు ఒక లెక్క కాదన్న గోరంట్ల
- గంగవరం పోర్టును అదానీకి అక్రమంగా కట్టబెట్టారని ఆరోపణ
- అదానీ కేసులో జగన్ బుక్ కావడం ఖాయమని వ్యాఖ్య

# ఇది సంఘర్షణకు సమయం కాదు..

సవాళ్లను అధిగమించడమే లక్ష్యం కావాలి: ప్రధాని మోదీ



'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు'

:- భారత్ శాంతికి అండగా నిలుస్తోంది -:

- బానిసత్వం నుండి విముక్తి కోసం కలిసి పోరాడి స్వాతంత్ర్యం పొందామని ప్రధాని మోదీ వెల్లడి
- ప్రజాస్వామ్యం పౌరులకు ఉజ్వల భవిష్యత్తుకు హామీ ఇస్తుంది
- గయానా పార్లమెంట్ నుంచి ప్రపంచానికి ప్రధాని మోదీ సందేశం
- విస్తరణ స్ఫూర్తితో మేమెప్పుడూ ముందుకు వెళ్లలేదని ప్రధాని మోదీ

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గయానా పర్యటనలో ఉన్నారు. గురువారం(నవంబర్ 21) గయానా పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రధాన మంత్రి తన ప్రసంగంలో, "గయానా అత్యున్నత గౌరవాన్ని ఇచ్చింది.

## అదానీతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలి : రాహుల్ గాంధీకి కేటీఆర్ డిమాండ్



- రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేయాలన్న కేటీఆర్
- స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు వెనక్కివ్వాలని డిమాండ్
- అదానీతో రేవంత్ దోస్తీ అధిష్ఠానానికి తెలిసే జరుగుతోందా? కాదా? అని కేటీఆర్ ప్రశ్న

## రేవంత్ సర్కార్ అరుదైన ఘనత!



### తొలి ఏడాదిలోనే అర లక్ష ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ..

హైదరాబాద్, నవంబర్ 22: ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందా అంటే అవుననే అంటుంది తెలంగాణ ప్రభుత్వం. తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించామంటుంది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసింది తెలంగాణ సర్కార్. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీలేక విసిగివేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది.

### ఆంధ్ర రాష్ట్రాన్ని అదానీ రాష్ట్రంగా చేశాడు..
## జగన్ పై షర్మిల ఫైర్



జగన్ కు అదానీ లంచం ఇచ్చినట్లు అమెరికా స్పష్టంగా చెప్పిందన్న షర్మిల

అదానీ దేశం పరువు తీస్తే, జగన్ ఆంధ్ర రాష్ట్రం పరువు తీశారని మండిపాటు

రూ.1750 కోట్లు తీసుకుని ప్రజలను జగన్ తాకట్టు పెట్టారని విమర్శ

# పెద్ద మాటలు చెప్పే రేవంత్.. ఈ ప్రశ్నలకు బదులిస్తారా?

- తెలంగాణలో మాటలతో మనసు దోచుకునే నేతలకు కొదవ లేదు
- ప్రతిపక్ష నేతపై మాటలతో విరుచుకుపడే విషయంలో మాత్రం తన సామర్థ్యాన్ని నూటికి నూరుశాతం ప్రదర్శిస్తున్నారు
- రేవంత్ ప్రభుత్వం కొలువు తీరి దగ్గర దగ్గర 11 నెలలు దాటేసింది
- ప్రజల నుంచి వస్తున్న చిన్న చిన్న సందేహాలకు సరైన రీతిలో సమాధానం చెప్పేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం
- మిగిలిన ఆర్నెల్ల కాలంలో పాలన మీద ప్రభుత్వం పట్టు ఎందుకు తెచ్చుకోలేకపోతోంది



హైదరాబాద్: దీన్ని అదృష్టమని అనాలో.. తెలంగాణ ప్రజల దురదృష్టం అనాలో అర్థం కాని పరిస్థితి. మాటలతో మనసుల్ని ఆకట్టుకునే పాలకుడు ఉంటే ఆ సౌలభ్యం వేరుగా ఉంటుంది. దీనికి కారణం.. ప్రభుత్వం చేపట్టే పనులు.. చేస్తున్న పనుల గురించి వివరంగా చెప్పే

# వైసీపీ అంతమే పవన్ పంతం ?

151 సీట్లు వచ్చింది వైసీపీకే అలాగే 11 సీట్లూ దక్కింది

వైసీపీ 11 సీట్లకు తగ్గి ఓడింది కానీ 40 శాతం ఓటు షేర్ ఆ పార్టీకి వచ్చింది

వైసీపీని 2024 దెబ్బ సరిపోదని మరోసారి గట్టి దెబ్బ తీయాలని కూటమి పెద్దలు

జనసేన ఆలోచనలు అధినాయకత్వం వ్యూహాలకు ఎంతవరకూ మద్దతు దక్కుతుంది అన్నది చర్చ



**అమరావతి :** ఏపీలో వైసీపీని పాతాళానికి తొక్కేస్తాను అని నర్సాపురం సభలో పవన్ భారీ స్టేట్మెంట్ ఇచ్చినపుడు ఎవరూ పెద్దగా నమ్మలేదు. అప్పట్లో వైసీపీ

వివరాలు 2లో..



### పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం.. మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం: కేటీఆర్

- విద్యార్థి కడుపుకు నాణ్యమైన బుక్కెడు బువ్వ కోసం ఖర్చుపెట్టవా....
- మంత్రుల షికార్లు మూసీలో లక్షల కోట్లు కుమ్మరిస్తున్న ముఖ్యమంత్రి
- పంచభక్ష పరమాన్నాలు తిని హెలికాప్టర్లలో రేవంత్, మంత్రుల షికార్లు చేస్తున్నారు

## అదానీతో ఒప్పందం చేసుకోలేదు..
## వైసీపీ ప్రభుత్వంపై వస్తున్న వార్తల్లో నిజం లేదు: వైసీపీ



అదానీపై అమెరికాలో కేసు

గత ఏపీ ప్రభుత్వాధినేతకు

రూ. 1,750 కోట్లు లంచంగా

ఇచ్చారని ఆరోపణ

తమ ప్రభుత్వం సెకీతో

ఒప్పందం చేసుకుందన్న వైసీపీ

**అమరావతి :** భారత్ లో సోలార్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు రూ. 2,100 కోట్లు లంచంగా ఇచ్చారంటూ అదానీతో పాటు 8 మందిపై అమెరికాలో కేసు నమోదైన సంగతి తెలిసిందే. గత ఏపీ ప్రభుత్వాధినేతకు రూ. 1,750 కోట్లు లంచంగా ఇచ్చారని కేసులో పేర్కొన్నారు. దీనిపై వైసీపీ కేంద్ర కార్యాలయం అధికారికంగా స్పందించింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెకీతో మాత్రమే వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని... అదానీ గ్రూప్ తో ఏపీ డిస్కమ్ లు

# రష్యా ఖండాంతర క్షిపణి ప్రయోగంతో ఉక్రెయిన్ అతలాకుతలం

**న్యూఢిల్లీ,** రష్యా ప్రయోగించిన ఖండాంతర క్షిపణితో ఉక్రెయిన్‌లో పరిస్థితులు ఒక్కసారిగా తారుమారయ్యాయి. ఇరు దేశాల మధ్య దాదాపు రెండేళ్లుగా కొనసాగుతున్న యుద్ధం రష్యా ఖండాంతర క్షిపణి ప్రయోగంతో ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. రష్యా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం తర్వాత ఉక్రెయిన్‌లో కోట్లాదిమందికి విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. రాజధాని కీవ్, ఒడెస్సా, డినిప్రోపెట్రోవిస్క్‌లలో అత్యవసర పరిస్థితులు నెలకొన్నాయి. అత్యవసర వస్తువుల సరఫరాపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో ప్రజలు ఇళ్లకే పరిమితమై బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అమెరికా తయారీ దీర్ఘశ్రేణి క్షిపణులు ఏటీఏసీఎంఎస్‌లను ఉక్రెయిన్ ప్రయోగించడాన్ని తీవ్రంగా పరిగణించిన రష్యా... నిన్న ఉక్రెయిన్‌పై ఖండాంతర క్షిపణిని పరీక్షించి తమ ఉద్దేశాన్ని చాటిచెప్పింది. తనపై పశ్చిమ దేశాల క్షిపణుల ప్రయోగానికి అనుమతిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అమెరికా, దాని మిత్ర దేశాలను రష్యా కొన్ని నెలలుగా హెచ్చరిస్తూ వస్తోంది. అయినప్పటికీ రష్యా భూభాగంపైకి ఏటీఏసీఎంఎస్‌లను పరీక్షించేందుకు బైడెన్ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు అనుమతినిచ్చింది. ఆ వెంటనే ఉక్రెయిన్ వాటిని ప్రయోగించింది. దీంతో ప్రతీకారేచ్ఛతో రగిలిపోయిన మాస్కో నాయకత్వం... ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించి కీవ్‌కు హెచ్చరికలు జారీచేసింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోయిస్టుల మృతి!

**హైదరాబాద్, :** ఛత్తీస్‌గఢ్‌లోని కొంటాలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది మావోయిస్టులు మరణించారు. భెజ్జీ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ ధ్రువీకరించారు. ఘటనాస్థలి నుంచి భద్రతా దళాలు మూడు ఆటోమేటిక్ తుపాకులు సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోకి నక్సలైట్లు ప్రవేశిస్తున్నారనే పక్కా సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) ఈ ఆపరేషన్ చేపట్టింది. కాగా, ఎన్‌కౌంటర్ జరిగినట్లు బస్తర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి.సుందర్‌రాజ్ కూడా ధ్రువీకరించారు. అయితే, మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను ఆయన వెల్లడించలేదు. ప్రస్తుతం ఇంకా కాల్పులు జరుగుతూనే ఉన్నాయని వార్తా సంస్థ పీటీఐ పేర్కొంది. ఇదిలాఉంటే.. గత నెలలో ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్–దంతెవాడ సరిహద్దుల్లోని అటవీప్రాంతంలో 31 మంది మావోయిస్టులను భద్రతా దళాలు కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్ సమయంలోనూ భద్రతా దళాలు భారీ మొత్తంలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి.

## భారత్ ఆగ్రహంతో దిగొచ్చిన కెనడా.. దినపత్రిక కథనాలు ఊహాజనితమని కొట్టిపడేసిన ట్రూడో ప్రభుత్వం

**న్యూఢిల్లీ,** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు సహా మరే నేర చర్యల్లోనూ భారత ప్రధాని మోదీ సహా ఆ దేశ అత్యున్నతాధికారులకు సంబంధం ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లేవని కెనడా ప్రభుత్వం స్పష్టం చేసింది. భారత ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే నిజ్జర్ హత్య జరిగిందంటూ జాతీయ భద్రతాధికారిని ఉటంకిస్తూ కెనడా దినపత్రిక ఒకటి కథనం రాసుకొచ్చింది. మోదీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌కు నిజ్జర్ హత్య ప్రణాళిక గురించిన సమాచారం ఉందని పేర్కొంది. ఈ కథనాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. తాజాగా ఇదే విషయమై కెనడా ప్రభుత్వం స్పందించింది. వార్తా కథనాన్ని సమర్థించేలా ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నేరుగా ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రజల భద్రతకు ముప్పు పొంచి ఉన్న వేళ అక్టోబర్ 14న రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు (ఆర్‌సీఎంపీ), అధికారులు కెనడాలో అసాధారణ చర్య తీసుకున్నారని, భారత ఏజెంట్లు కెనడాలో పాల్పడుతున్న నేర కార్యకలాపాలపై బహిరంగ ఆరోపణలు చేశారని పేర్కొంది. అయితే, ఈ కార్యకలాపాలకు సంబంధించి భారత ప్రధాని మోదీ, మంత్రి జైశంకర్ కానీ, ఎన్‌ఎస్‌ఏ అజిత్ దోవల్‌కు కానీ సంబంధం ఉన్నట్టు కెనడా ఎప్పుడూ చెప్పలేదని వివరణ ఇచ్చింది. దీనికి విరుద్ధంగా ఎలాంటి కథనాలు ప్రచురితమైనా అవన్నీ ఊహా జనితమేనని స్పష్టం చేసింది. గతేడాది జరిగిన నిజ్జర్ హత్యలో భారత ప్రధాని మోదీ హస్తం ఉందంటూ కెనడా దినపత్రిక 'లుడిక్రౌస్' ప్రచురించిన కథనంపై భారత ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో దిగొచ్చిన కెనడా ఈ ప్రకటన చేసింది.

## అమెరికాలో కేసులు వాయిదా వేయించుకునే పరిస్థితి లేదు : జగన్ ను ఉద్దేశించి గోరంట్ల బుచ్చయ్య చౌదరి


**అమరావతి :** తన అవినీతి ఖ్యాతిని వైసీపీ అధినేత జగన్ విశ్వవ్యాప్తం చేసుకున్నారని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎద్దేవా చేశారు. రూ. 60 వేల కోట్లు దోచుకున్న జగన్ ఈడీ, సీబీఐ కేసుల్లో ఉన్నారని... అయినా 12 ఏళ్లుగా కేసులను నడుపుకుంటూ వెళుతున్నారని విమర్శించారు. జైలుకు వెళ్లకుండా కేసులను ఎలా పొడిగించుకోవాలో తెలిసిన వ్యక్తి జగన్ అని అన్నారు. అలాంటి వ్యక్తికి రూ. 1,750 కోట్లు లంచం తీసుకోవడం ఒక లెక్కా? అని ప్రశ్నించారు. ఇండియాలో అయితే కేసులు వాయిదా వేయించుకోవచ్చుని... అమెరికాలో వాయిదా వేయించుకునే అవకాశం లేదని చెప్పారు. అదానీ నుంచి లంచం తీసుకున్న కేసులో జగన్ బుక్ కావడం ఖాయమని అన్నారు. అదానీతో జగన్ అనేక ఒప్పందాలు చేసుకున్నారని బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఒక తెలుగువాడు నిర్వహిస్తున్న గంగవరం పోర్టును జగన్ అక్రమంగా అదానీకి కట్టబెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్ అవినీతి పరాకాష్ఠకు చేరుకుందని అన్నారు. తాడేపల్లిలోని నివాసానికి ప్రభుత్వ ఖర్చుతో ఇనుప బారికేడ్లు పెట్టుకున్నారని బుచ్చయ్య చౌదరి విమర్శించారు. సీఎంగా ఎక్కడ పర్యటనకు వెళ్లినా చెట్లు కొట్టేయడం, దుకాణాలను మూసేయడం, పరదాలు కట్టుకోవడం చేసేవారని... ఇంత పిరికివాడు సీఎం ఎలా అయ్యాడని ఎద్దేవా చేశారు.

# రేవంత్ సర్కార్ అరుదైన ఘనత!

మొదటి పేజి తరువాయి

అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్‌లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వంలో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్‌లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులందరికీ నియామక పత్రాలను అందించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్‌ను సైతం ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7,857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే%ా% కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10,006 మంది ఉద్యోగాల్లో చేరారు. రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది. పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. షెడ్యూలు ప్రకారమే నవంబర్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్‌ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారు.

# పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం.. మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం: కేటీఆర్




హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలసత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ నీలి మేఘాల్లో విహరిస్తుంటే, గురుకులాల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయని విమర్శించారు. పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం చేస్తుంటే.. మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం అంటూ మండిపడ్డారు. పురుగుల అన్నం తిని అంబులెన్సుల్లో విద్యార్థులు దవాఖానల పాలవుతుండగా, పంచభక్ష పరమాన్నాలు తిని హెలికాప్టర్లలో రేవంత్, మంత్రుల షికార్లు చేస్తున్నారని ఫైరయ్యారు. మూసీలో లక్షల కోట్లు కుమ్మరిస్తున్న ముఖ్యమంత్రి.. విద్యార్థి కడుపుకు నాణ్యమైన బుక్కెడు బువ్వ కోసం ఖర్చుపెట్టవా అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

'నీలి మేఘాల్లో సీఎం రేవంత్.. నీలి నీడల్లో గురుకులాల భవిష్యత్తు

పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం– మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం కంచం లో పురుగులు, కాటేసే పాములు, కారణం లేని మరణాలతో విద్యార్థుల పో రాటం– అదానితో దోస్తీ,అల్లుడి ఆస్తుల కోసం రేవంత్ ఆరాటం కనీస వసతులు లేక,సరిపడా మరుగుదొడ్లు లేక,అనారోగ్యాలతో విద్యార్థుల పోరాటం– లగచర్ల పై లాఠీ విరిచి, రైతుల నడ్డి విరిచి ఫార్మా పేరుతో భూదందాకై రేవంత్ ఆరాటం పురుగుల అన్నం తిని అంబులెన్స్ లో విద్యార్థులు–పంచభక్ష పరమాన్నాలు తిని హెలికాప్టర్ లో రేవంత్, మంత్రుల షికార్లు మూసీలో లక్షల కోట్లు కుమ్మరిస్తున్న ముఖ్యమంత్రి–విద్యార్థి కడుపుకు నాణ్యమైన బుక్కెడు బువ్వ కోసం ఖర్చుపెట్టవా?' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఇది సంఘర్షణకు సమయం కాదు.. సవాళ్లను అధిగమించడమే లక్ష్యం కావాలి: ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి




ఇందుకు గయానాలోని ప్రతి పౌరునికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇక్కడి పౌరులందరికీ చాలా ధన్యవాదాలు. ఈ గౌరవాన్ని భారత పౌరులకు అంకితం చేస్తున్నానని" ప్రధాని మోదీ ఉద్వేగానికి లోనయ్యారు. భారత్ %–% గయానా రెండూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నాయని మోదీ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం మన DNAలో ఉందని, వేరే దేశానికి వెళ్లి అక్కడి చరిత్ర మీ సొంతం అనుకోవడం చాలా అరుదు. భారత్–గయానా రెండూ ఒకే విధమైన బానిసత్వాన్ని చూశాయి. స్వాతంత్ర్య పోరాటంలో ఇక్కడా, భారతదేశంలో ఎంత మంది తమ ప్రాణాలను త్యాగం చేశారు. బానిసత్వం నుండి విముక్తి కోసం కలిసి పోరాడి స్వాతంత్ర్యం పొందామని ప్రధాని మోదీ వెల్లడించారు. 140 కోట్ల మంది భారతీయుల తరపున గయానా ప్రజలకు అభినందనలు తెలిపారు మోదీ. గయానాలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు చేస్తున్న ప్రతి ప్రయత్నం ప్రపంచాన్ని బలపరుస్తోందన్నారు. భారత్–గయానా స్వాతంత్ర్యం పొందినప్పుడు, ప్రపంచం వివిధ సవాళ్లను ఎదుర్కొంది. నేడు వివిధ సవాళ్లు ఉన్నాయి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత నిర్మించిన వ్యవస్థలు, సంస్థలు కుప్పకూలుతున్నాయి. ప్రపంచం దాని వైపు వెళ్ళాల్సిన దిశలో కాకుండా వేరే దిశలో చిక్కుకుందని ప్రధాని మోదీ తెలిపారు. 'ప్రజాస్వామ్యం ఫస్ట్, హ్యూమానిటీ ఫస్ట్' అనేది నేటి ప్రపంచ ప్రగతికి అతిపెద్ద మంత్రమని ప్రధాని మోదీ అన్నారు. మనం దీనిని ప్రాతిపదికగా చేసుకున్నప్పుడు, ఫలితాలు మానవాళికి ప్రయోజనకరంగా ఉంటాయి. మానవత్వం ఆత్మ మొదట మన నిర్ణయాల దిశను నిర్ణయిస్తుంది. మానవత్వం మొదట నిర్ణయాలకు ప్రాతిపదికగా మారినప్పుడు, ఫలితాలు మానవాళికి కూడా మేలు చేస్తాయి. అందరినీ వెంట తీసుకెళ్లాలని, అందరినీ వెంట తీసుకెళ్లాలని, అందరి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని మొదట ప్రజాస్వామ్య స్ఫూర్తి నేర్పుతుందని ప్రధాని మోదీ పునర్ఘాటించారు. ప్రపంచ మానవాళి సంక్షేమానికి ప్రజాస్వామ్యాన్ని మించిన గొప్ప మాధ్యమం లేదని ప్రధాని మోదీ అన్నారు. ప్రజాస్వామ్యం పౌరులకు ఉజ్వల భవిష్యత్తుకు హామీ ఇస్తుంది. ఇది చట్టం కాదు. ప్రజాస్వామ్యం మన డిఎన్ఎలో ఉందని చూపించామన్నారు. ఇది మన దృష్టిలో మరియు ప్రవర్తనలో ఉంది. ప్రపంచాన్ని ఏకం చేయడం విషయానికి వస్తే, భారతదేశం %+%20 అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, ప్రపంచానికి 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు' అనే సందేశాన్ని అందించింది. కరోనా సంక్షోభం వచ్చినప్పుడు, భారతదేశం ఒకే భూమి, ఒకే ఆరోగ్యం అనే సందేశాన్ని ఇచ్చిందని మోదీ గుర్తు చేశారు. గయానా పార్లమెంట్ నుంచి ప్రపంచానికి ప్రధాని మోదీ సందేశం ఇచ్చారు. మెరుగైన ప్రపంచం కోసం ఇది సంఘర్షణకు సమయం కాదని ఆయన అన్నారు. సంఘర్షణకు కారణమయ్యే పరిస్థితులను గుర్తించి వాటిని తొలగించడానికి ఇది సరియైన సమయం. నేడు తీవ్రవాదం, డ్రగ్స్, సైబర్ నేరాలు వంటి సవాళ్లు ఉన్నాయి, వాటిని ఎదుర్కోవడం ద్వారా మాత్రమే రాబోయే తరాల భవిష్యత్తును మెరుగుపరచగలుగుతాము. వనరులను లాక్కోవాలనే భావనకు మనం ఎప్పుడూ దూరంగా ఉండాలని ప్రపంచానికి పిలుపునిచ్చారు ప్రధాని మోదీ. విస్తరణ స్ఫూర్తితో మేమెప్పుడూ ముందుకు వెళ్లలేదని ప్రధాని మోదీ అన్నారు. వనరులను కలిగి ఉండటం, వాటిని దోచుకోవాలనే భావన నుండి మేము ఎల్లప్పుడూ దూరంగా ఉంటామన్నారు. నేడు భారతదేశం అన్ని విధాలుగా ప్రపంచ అభివృద్ధికి అనుకూలంగా ఉంది. భారత్ శాంతికి అండగా నిలుస్తోంది. ఈ స్ఫూర్తితో నేడు భారతదేశం గ్లోబల్ సౌత్ వాయిస్‌గా మారిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# పెద్ద మాటలు చెప్పే రేవంత్.. ఈ ప్రశ్నలకు బదులిస్తారా?

మొదటి పేజి తరువాయి

వీలు ఇలాంటి అధినేత కారణంగా ఉంటుంది. అదే సమయంలో విపక్షాల విమర్శలకు సైతం సమాధానాలు చెప్పే అవకాశం ఉంటుంది. తెలంగాణలో మాటలతో మనసు దోచుకునే నేతలకు కొదవ లేదు. రాష్ట్రం ఏర్పడినంతనే అధికారంలోకి వచ్చి.. పదేళ్లు అప్రతిహతంగా సాగిన కేసీఆర్ కావొచ్చు. ఆయన తర్వాత తెలంగాణ రాష్ట్ర పాలనా పగ్గాలు అందుకున్న రేవంత్ రెడ్డిలు కావొచ్చు. ఇద్దరు మాటల్లో సమ ఉజ్జీలే.అయితే.. ఈ ఇద్దరి అధినేతలు తమ మాటకారితనాన్ని రాజకీయ ప్రయోజనాల కోసమే వాడుతున్నారే తప్పించి.. రాష్ట్ర శ్రేయస్సు కోసం కాదన్న విమర్శ ఉంది. పదేళ్లు తన మాటలతో కేసీఆర్ నెట్టుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆయన పాలనలోని లోపాల్ని ఎత్తిచూపుతూ.. ఘాటైన విమర్శలతో ఆయనకు ప్రత్యర్థిగా బరిలోకి వచ్చి.. ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి సైతం.. అధికారంలో ఉన్న వేళ మాటల్నే నమ్ముకుంటున్నారు. పాలన మీద ఆయన ఎంత పట్టు సాధించారన్నది పక్కన పెడితే.. ప్రతిపక్ష నేతపై మాటలతో విరుచుకుపడే విషయంలో మాత్రం తన సామర్థ్యాన్ని నూటికి నూరుశాతం ప్రదర్శిస్తున్నారని చెప్పక తప్పదు. తాజాగా ఆయన గులాబీ నేత కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన విమర్శలు చేశారు. కేసీఆర్ అనే మొక్కను ఇక మొలవనివ్వనంటూ చాలా పెద్ద మాటే అనేశారు. ఒకవేళ.. అదే నిజమనుకుంటే..

ఆ విషయాన్ని రేవంత్ ప్రస్తావించాల్సిన అవసరం ఏమిటి? అన్నది ప్రశ్న. ప్రజల మదిలో కేసీఆర్ లేకపోతే.. ఆయన ప్రస్తావనను రేవంత్ ఎందుకు తీసుకొస్తున్నట్లు? అన్న సందేహానికి ఆయన సమాధానం ఏమిటి? అన్నది ప్రశ్న. అసెంబ్లీకి రాని కేసీఆర్ ను.. అదే పనిగా అసెంబ్లీకి రావాలని..

చర్చల్లో పాల్గొనాలని ప్రస్తావించాల్సిన అవసరం ఏమిటి? తమను పట్టించుకోని నేత గురించి ప్రజలు పట్టించుకోరు. అలాంటప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ ఎందుకు అదే పనిగా పట్టించుకుంటున్నట్లు? అన్నది మరో ప్రశ్న. రేవంత్ ప్రభుత్వం కొలువు తీరి దగ్గర దగ్గర 11 నెలలు దాటేసింది. అందులో నాలుగైదు నెలలు లోక్ సభ ఎన్నికలకు పోయిందని అనుకుందాం. మిగిలిన ఆర్నెల్ల కాలంలో పాలన మీద ప్రభుత్వం పట్టు ఎందుకు తెచ్చుకోలేకపోతోంది. పాలన వరకు ఎందుకు? ప్రతిపక్ష నేతలు సంధిస్తున్న ప్రశ్నలకు.. విమర్శలకు ధీటుగా సమాధానాలు ఎందుకు ఇవ్వలేకపోతోంది. తనకు అన్నీ తెలుసని అదే పనిగా చెప్పుకునే రేవంత్ రెడ్డి..

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన11 నెలలుగా రియల్ ఎస్టేట్ ఎందుకు పడకేసింది? దాని స్టేటస్ లో ఎందుకు మార్పులు రావట్లేదు? అలీబాబా అద్భుత దీపం తన చేతిలో ఉన్నట్లు.. తాను ఏమైనా చేసేయగలనని.. తాను చెప్పినవన్నీ చెప్పినట్లే జరుగుతున్నట్లుగా రాజకీయ వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్ మాటల్ని విన్నంతనే.. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ సైతం ఇలానే మాట్లాడిన విషయాన్ని మర్చిపోకూడదు. అందుకే.. పెద్ద పెద్ద మాటల్ని మాట్లాడే ముందు.. ప్రజల నుంచి వస్తున్న చిన్న చిన్న సందేహాలకు సరైన రీతిలో సమాధానం చెప్పేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి.. దీనిపై సీఎం రేవంత్ ఎప్పుడు ఫోకస్ చేస్తారంటారు?

## అదానీతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలి : రాహుల్ గాంధీకి కేటీఆర్ డిమాండ్

**హైదరాబాద్,:** రాహుల్ గాంధీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా... అదానీతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్లను వెనక్కి ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రయోజనాలను అదానీకి తాకట్టు పెట్టడం సరికాదన్నారు. మన కంటే చిన్న... పేద దేశమైన కెన్యా అదానీతో అన్ని వ్యాపార సంబంధాలను రద్దు చేసుకుందన్నారు. మరి తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదానీతో కుదిరిన ఒప్పందాలను ఎందుకు రద్దు చేసుకోవడం లేదో రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. అదానీ నుంచి ఎంత మేర ఆశించి తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా అదానీపై విమర్శలు చేస్తున్న రాహుల్ గాంధీ... రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలో ఉన్న పదేళ్లు అదానీ తెలంగాణకు రాకుండా నిలువరించామన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి అదే అదానీతో దోస్తీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు నిలువరించడం లేదన్నారు. ఢిల్లీలో అదానీతో కొట్లాడుతున్న కాంగ్రెస్... తెలంగాణలో మాత్రం ఎందుకు దోస్తీ చేస్తోందన్నారు. అదానీతో దేశానికి నష్టమని చెప్పిన రాహుల్ గాంధీ... ఆయనతో తెలంగాణకు కూడా నష్టం కాదా? చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం మాట కాదని.. వారి మాటను పెడచెవిన పెట్టి అదానీ సామ్రాజ్యానికి రేవంత్ రెడ్డి రెడ్ కార్పెట్ పరుస్తున్నారా? అని నిలదీశారు. అదే జరిగితే మాత్రం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకుంటారా? లేదా? చెప్పాలన్నారు. స్కిల్ యూనివర్సిటీ కోసం రేవంత్ రెడ్డి అదానీ నుంచి రూ.100 కోట్లు స్వీకరించారని, ఇది తప్పా? కాదా? రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. ఢిల్లీలో ప్రధాని మోదీ అవినీతిపరుడు అంటున్న రాహుల్ గాంధీ... తెలంగాణ సీఎంను నీతిమంతుడు అని ఎలా అంటారని నిలదీశారు. అదానీతో వ్యాపార సంబంధాలు రాహుల్ గాంధీకి తెలిసి జరిగితే... ఇది ఆయన డబుల్ స్టాండ్‌కు నిదర్శమని విమర్శించారు. రాహుల్ గాంధీ మాటలు పెడచెవిన పెట్టి రేవంత్ రెడ్డి సొంతగా అదానీతో దోస్తీ చేస్తున్నారంటే ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదానీని అరెస్ట్ చేయాలని ఓ వైపు రాహుల్ గాంధీ చెబుతుంటే, అదే అదానీతో ఎందుకు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నారో రేవంత్ రెడ్డి కూడా చెప్పాలన్నారు. అదానీ... రాజకీయాల్లో కూడా జోక్యం చేసుకుంటున్నట్లుగా వార్తలు వస్తున్నాయని, మహారాష్ట్రలో ఎన్సీపీ రెండుగా కావడంలో ఆయన పాత్ర ఉందని తెలిసిందన్నారు. ఇటీవల కోహినూర్ హోటల్లో అదానీతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశమయ్యారని, కాబట్టి దీనిపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు బీజేపీ వాషింగ్ మిషన్‌లోకి వెళుతున్నారా? అని ఎద్దేవా చేశారు. మహారాష్ట్రలో అదానీని గజదొంగ అన్న రేవంత్ రెడ్డి... ఇక్కడ మాత్రం ఆహ్వానిస్తున్నారని మండిపడ్డారు. అదానీ విషయంలో బీజేపీ కూడా ఏమీ మాట్లాడటం లేదన్నారు.

## ఆంధ్ర రాష్ట్రాన్ని అదానీ రాష్ట్రంగా చేశాడు.. జగన్ పై షర్మిల ఫైర్

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవినీతిపై నేడు అంతర్జాతీయంగా చర్చ జరుగుతోందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. ఇది ఒక్క జగన్ కుటుంబానికి మాత్రమే అవమానం కాదని మొత్తం ఆంధ్ర రాష్ట్రానికి, భారత దేశానికే అవమానకరమని అన్నారు. అదానీ గ్రూప్ లంచాల వ్యవహారంలో జగన్ కు రూ.1,750 కోట్ల ముడుపులు ముట్టాయనేది స్పష్టంగా తేలిపోయిందని పేర్కొన్నారు. జగన్ పేరు మాత్రమే బయటపెట్టలేదు తప్ప ఆయనకే లంచం ముట్టిందని అమెరికా స్పష్టంగా వెల్లడించిందని అన్నారు. అదానీ స్వయంగా ఏపీ ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తితో రూ.1,750 కోట్లకు డీల్ కుదుర్చుకున్నాడని, దీంతో అదానీ కంపెనీతో ఏపీ ప్రభుత్వం 25 ఏళ్లకు ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారని గుర్తుచేశారు. జగన్ తన స్వార్థం కోసం దండుకున్న లంచంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలపై ఎంత భారం పడుతుందనేది ఆలోచించలేదన్నారు. లంచం తీసుకుని సోలార్ పవర్ ను అధిక ధరకు కొనుగోలు చేశాడని షర్మిల మండిపడ్డారు. జగన్ కు ముట్టిన 1750 కోట్లకు బదులుగా రాష్ట్ర ప్రజలపై రాబోయే రోజుల్లో రూ.లక్ష కోట్ల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఎప్పుడూ విశ్వసనీయత అంటూ కబుర్లు చెబుతారని గుర్తుచేస్తూ.. అదానీ కంపెనీ విషయంలో లంచం పుచ్చుకుని జగన్ తన విశ్వసనీయతను తనే కాలరాసుకున్నారని విమర్శించారు. అదానీ దేశం పరువు తీస్తే జగన్ ఆంధ్ర రాష్ట్ర పరువును గంగలో కలిపాడని మండిపడ్డారు. అదానీ కంపెనీతో జగన్ చేసుకున్న డీల్స్ లో ఇదొకటి మాత్రమేనని, బయటకు రాని డీల్స్ ఇంకా ఎన్ని ఉన్నాయోనని షర్మిల సందేహం వ్యక్తం చేశారు. గంగవరం పోర్టులో ప్రభుత్వానికి పది శాతం వాటా ఉండేదని షర్మిల గుర్తుచేశారు. ఈ పోర్టు మళ్లీ ప్రభుత్వం చేతికి రావాలని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తపన పడ్డారని చెప్పారు. అయితే, వైఎస్ జగన్ సీఎం అయ్యాక గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను నామమాత్రపు ధరకే గౌతమి అదానీకి కట్టబెట్టారని ఆరోపించారు. దాదాపు 9 వేల పైచిలుకు విలువైన వాటాను అదానీకి కేవలం రూ.640 కోట్లకు అమ్మేశారని మండిపడ్డారు. ఈ డీల్ లో ఎంత లంచం వచ్చిందో జగన్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇలాంటి డీల్స్ ఎన్నో కుదుర్చుకున్నారని, వాటిలో ఎంత లంచాలు తీసుకున్నారో విచారించే వారేలేరని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టులు, డేటా సెంటర్ ఏర్పాటు, సబ్ మెరైన్ డీల్.. ఇలా ప్రాజెక్టులన్నీ అదానీకి కట్టబెట్టారని షర్మిల ఆరోపించారు. అదానీకి అప్పగించిన డీల్స్ అన్నింటినీ రద్దు చేసి, అదానీ గ్రూప్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని షర్మిల డిమాండ్ చేశారు. జగన్ అవినీతిపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. అదానీ అవినీతిపై ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోదీ విచారణ జరిపించాలని, లేకపోతే మోదీ అవినీతిలో కూరుకుపోయారని భావించాల్సి ఉంటుందని షర్మిల స్పష్టం చేశారు. కేవలం పది పన్నెండేళ్ల వ్యవధిలోనే అదానీ అనే వాడు ప్రపంచ కుబేరుడిగా ఎదిగాడని, దీని వెనక ఎన్ని అవినీతి అక్రమాలు ఉన్నాయో విచారణ జరిపితే బయటపడతాయని షర్మిల చెప్పారు.

## అదానీతో ఒప్పందం చేసుకోలేదు.. వైసీపీ ప్రభుత్వంపై వస్తున్న వార్తల్లో నిజం లేదు: వైసీపీ

మొదటి పేజి తరువాయి

ఒప్పందాలు చేసుకోలేదని తెలిపింది. వైసీపీ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని స్పష్టం చేసింది. ఉచిత విద్యుత్ ను రైతులకు అందించాలనే లక్ష్యంతో 7 వేల మెగావాట్ల విద్యుత్ ను అత్యంత చౌకగా యూనిట్ కు రూ. 2.49 చొప్పున 2021 డిసెంబర్ 1న ఏపీ డిస్కమ్ లు ఒప్పందం చేసుకున్నాయని తెలిపింది. చంద్రబాబు అనాలోచిత విధానాలతో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల వల్ల యూనిట్ ధర రూ. 5.10కి చేరిందని... ఇది డిస్కమ్ లపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని చెప్పింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు సోలార్ పార్క్ లను అభివృద్ధి చేయాలని 2020లో ప్రభుత్వం ప్రతిపాదించిందని తెలిపింది. అంతర్రాష్ట్ర విద్యుత్ ఛార్జీలను మినహాయించి యూనిట్ రూ. 2.49 చొప్పున విద్యుత్ సరఫరా చేసేందుకు సెకీ ప్రతిపాదించిందని... అదే ధరతో 25 ఏళ్ల పాటు 7 వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసేందుకు సెకీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని వెల్లడించింది. దీని వల్ల ప్రభుత్వానికి ప్రతి ఏటా రూ. 3,700 కోట్ల మేర ఆదా అవుతుందని... 25 ఏళ్ల పాటు ఒప్పందం అమల్లో ఉండటం వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా ఆదా అవుతుందని తెలిపింది.

# వైసీపీ అంతమే పవన్ పంతం ?

మొదటి పేజి తరువాయి



భారీ మెజారిటీతో అధికారంలో ఉంది. మరోసారి అధికారంలోకి వస్తుందన్న ధీమాతో ఉంది. / ఇక ఓడినా ఆ పార్టీ బలం దానికి ఉంటుందని అనుకున్నారు. కానె సీన్ కట్ చేస్తే చరిత్రలో ఏ పార్టీకి రాని దారుణ పరాభవం వైసీపీకి దక్కింది. 151 సీట్లు వచ్చింది వైసీపీకే అలాగే 11 సీట్లూ దక్కింది అదే పార్టీకే ఇలా రెండు రికార్డులూ అయిదేళ్ళ తేడాతో క్రియేట్ చేసి ఫ్యాన్ పార్టీ స్విచ్ ఆపు చేసుకుంది. దానికి కారకుడిగా పవన్ ని అంతా మెచ్చుకున్నారు. ఇదిలా ఉంటే వైసీపీ 11 సీట్లకు తగ్గి ఓడింది కానీ 40 శాతం ఓటు షేర్ ఆ పార్టీకి వచ్చింది. అంతే కాదు రాజ్యసభ లోక్ సభలో మండలిలో ఆ పార్టీ ప్రాతినిధ్యం ఉంది. ఇక లోకల్ బాడీస్ లో కూడా వైసీపీ గట్టిగా ఉంది. ఆరు నెలల కూటమి పాలన పూర్తి అవుతోంది. వైసీపీ అనుకున్నంతగా ఇబ్బంది పడడం లేదు. ఆ పార్టీ వైపు ఉన్న వారు ఉన్నారు. పైగా కూటమి ఫెయిల్ అయితే తమదే అధికారం అన్న ధీమా వైసీపీలో కనిపిస్తోంది. దాంతో వైసీపీని 2024 దెబ్బ సరిపోదని మరోసారి గట్టి దెబ్బ తీయాలని కూటమి పెద్దలు ఎటూ ఆలోచిస్తున్నారు. అందులో పవన్ ముందున ఉన్నారని అంటున్నారు. ఏపీలో వైసీపీ రహిత రాజకీయం రావాలని కూడా ఆయన ప్రతిపక్షంలో ఉన్నపుడు కోరుకున్నారు. ఏపీకి వైసీపీ హానికరమని ప్రచారం చేశారు. అటువంటి వైసీపీ ఒక ఎన్నిక తరువాత మళ్లీ పుంజుకుని అధికారంలోకి వస్తే స్ట్రాంగ్ అయిపోతుంది. అందుకే ఆ చాన్స్ ఆ పార్టీకి పవన్ ఇవ్వదలచుకోలేదని అంటున్నారు. అందుకే ఆయన సీఎం సీట్లో చంద్రబాబే ఉంటారని నిండు అసెంబ్లీలో ప్రకటించారని అంటున్నారు ఆ విధంగా ఆయన ప్రకటించడం ద్వారా జనసైనికుల ఆశలను మొగ్గలోనే తుంచేశారు అని అంటున్నారు. అంటే తనకు ఇప్పట్లో సీఎం పదవి మీద ఆశ లేదని పవన్ చెప్పకనే చెప్పేశారు అని అంటున్నారు. ఏపీలో అభివృద్ధి ఒక ఎత్తు అయితే వైసీపీ రాజకీయంగా ఎలిమినేట్ అవడం మరో అంశంగా ఉందని అంటున్నారు. అందుకే ఏపీలో వైసీపీని తొక్కిపెట్టి ఉంచాలంటే కూటమితోనే సాధ్యమని పవన్ బలంగా నమ్ముతున్నారు. కూటమిలో లుకలుకలు ఉండకుండా ఉండాలంటే చంద్రబాబు నాయకత్వమే మేలు అన్నట్లుగా తానే మాట్లాడితే ఇక ఆ ఇబ్బందే ఉండదని భావించే ఆయన వ్యూహాత్మకంగా ఈ రకమైన ప్రకటన చేశారు అని అంటున్నారు. పవన్ అన్న దాని బట్టి చూస్తే చంద్రబాబు మరో పదేళ్ళు కొనసాగాలని అని అంటున్నారు. అంటే 2029 లో ఎన్నికలు కనుక జరిగితే మరోసారి వైసీపీ ఓటమి పాలు అయితే ఇక ఆ పార్టీ తట్టా బుట్టా సర్దుకోవడం ఖాయమని భావించే ఈ విధంగా ప్రకటించారు అని అంటున్నారు. ఆ తరువాత ఏపీలో రాజకీయం జనసేన టీడీపీల మధ్యనే ఉంటుందని ఆయన లెక్క వేస్తున్నారు అని అంటున్నారు. అయితే పవన్ వైసీపీని పొలిటికల్ గా ఎలిమినేట్ చేయాలన్న ఆలోచన మంచిదే అయినా అదే సమయంలో ఆయనను నమ్ముకున్న క్యాడర్ అలాగే బలమైన సామాజిక వర్గంలో కూడా ఇంతటి కోరిక ఉండాలి కదా అని అంటున్నారు. వారు పవన్ సీఎం అయితే చాలు అని చూస్తున్నారు. ఆ తరువాత సంగతి తరువాత అన్నట్లుగా భావిస్తున్నారు. మరి ఏపీకి వైసీపీ హానికరం అని ఎన్నికల ముందు చెప్పి ఒప్పించిన పవన్ ఇపుడు కూటమి లో అధికారం పంచుకుంటూ విపక్షంలో ఉన్న వైసీపీ అత్యంత ప్రమాదకరం అని ఒప్పించగలగాలి అలా చేస్తేనే ఏమైనా సాధ్యపడుతుందని అంటున్నారు. అయినా రాజకీయాలో పదవులే ప్రమాణం అనుకునే వారు ఉండే చోట జనసేన ఆలోచనలు అధినాయకత్వం వ్యూహాలకు ఎంతవరకూ మద్దతు దక్కుతుంది అన్నది చర్చగా ఉంది. ఈ ప్రకటన బూమరాంగ్ అయితే తిరిగి వైసీపీకే లాభం అవుతుందన్న మాట కూడా ఉంది. సో పవన్ ఎందుకు ప్రకటన చేశారు అని చర్చించుకునే వారు ఈ వ్యూహం ఉండొచ్చు అని ఊహాగానంగా ప్రచారం చేస్తున్నరు మరి ఇది నిజమా కాదా అన్నది కాలమే చెప్పాల్సి ఉంది

# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసిన మలినేని శ్రీనివాసులు దంపతులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మాలదారులకు అన్న ప్రసాద వితరణ చేసిన అయ్యప్ప స్వామి ఆలయ మాజీ చైర్మన్, చిలంకూరు సర్పంచ్ మలినేని శ్రీనివాసులు దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 22వ తేదీ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. స్వామి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని స్వామిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మలినేని వెంకటనారాయణ, మిరియం పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వైనం పట్టించుకోని పోలీసు, ఎక్సైజ్ అధికారులు

త్రిపురాంతకం రిపోర్టర్ మూర్తయ్య (శుభోదయం న్యూస్): త్రిపురాంతకం మండలంలోని దాబాలు,రెస్టారెంట్లు మినీ బార్లను తలపిస్తున్నాయి.ఇది రెస్టారెంట్ నిర్వాహకులకు,చిల్లర దుకాణ దారులకు వరంలా మారింది. త్రిపురాంతకం మండల కేంద్రంలో అయితే దాదాపు అన్ని హోటళ్ళలో మద్యం ప్రియులు కనిపిస్తున్నారు.వ్యాపారం జరుగుతుందనే అత్యాశతో నిర్వాహకులు అనుమతిస్తూ కాష్ చేసుకుంటున్నారు.పోలీసులు కూడా చూసిచూడనట్లు ఉంటున్నారు. మండలంలోని పలుప్రధాన గ్రామాల్లో రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన దాబాలు, రెస్టారెంట్లలో మద్యం అమ్మకాలు, మద్యపానం యథేచ్ఛగా సాగుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ల పక్కనున్న దాబాలు 12 గంటలూ తెరిచే వుండడంతో గ్రామాలలో ఉన్న దాబాలు, రెస్టారెంట్లు, చిన్న హోటళ్లలో మద్యం సేవించడానికి నిర్వాహకులు అనుమతిస్తున్నారు. అంతేకాక మద్యం విక్రయాలు కూడా జరుపుతున్నారు. ఇందుకోసం సమీపంలోని ప్రభుత్వ వైన్ షాపుల్లో పెద్ద మొత్తంలో మద్యం కొనుగోలు చేసి దాబాల్లో నిల్వ చేస్తున్నారు. క్వార్టర్ అయితే రూ.50-100, వసూలు చేస్తున్నారు. డాబాల్లో మద్యం సేవించడానికి అనుమతిస్తుండడంతో పలువురు మందుబాబులు ప్రభుత్వ వైన్ షాపులో మద్యం కొనుక్కొని, డాబాల్లోకి వచ్చి తాగుతున్నారు. దీనికి కూడా డాబాల నిర్వాహకులు అభ్యంతరం చెప్పడంలేదు. ఎందుకంటే ఆహార పదార్థాల అమ్మకం ద్వారా ఆదాయం వస్తుందన్నది వారి భావం. దాబాల్లో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం మూడు గంటల వరకు, తిరిగి రాత్రి ఏడు గంటల నుంచి లేట్ నైట్ వరకు మద్యం సరఫరా చేస్తున్నట్టు తెలిసింది. రహదారి పక్కనున్న డాబాలు రాత్రి 11 వరకూ తెరిచేవుండడంతో వీటిల్లో మద్యం అందుబాటులో వుంటున్నది.

## పట్టించుకోని పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు.

రహదారుల పక్కనున్న హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాల్లో మద్యం అమ్మకాలు, వినియోగం జరుగుతున్నా... పోలీసులు, ఎక్సైజ్ శాఖ పట్టించుకునే దాఖలాలు లేవు. మామూళ్ళ మత్తులో జోగుతున్నారనే విమర్శలుఉన్నాయి.మొక్కుబడిగా దాడులు చేయడం,వదిలేయడం వెనుక అమ్యామ్యాలు ఉన్నట్లు ఆరోపణలు ఎప్పటినుండో ఉన్నాయి.జిల్లా ఎస్పీ ఈ విషయాలపై సీరియస్ గా ఉన్నా క్షేత్ర స్థాయిలో పోలీసులు నిర్లక్ష్యం వెనుక ఆంతర్యం ఏమిటనేది చెప్పక్కర్లేదు. త్రిపురాంతకం మండల కేంద్రాల్లో భోజన హోటళ్ళలో, పబ్లిక్ గానే అక్రమంగా మద్యం అమ్మకాలు,మద్యపానం జరుగుతున్నా పోలీసులు పట్టించుకున్న దాఖలా ల్లేవు. పోలీసులు కూడా గట్టిగా హెచ్చరించిన దాఖలాలు తక్కువేననే విమర్శలున్నాయి.ఈ విషయాలపై జిల్లా ఎస్పీ స్పందించి అక్రమంగా మద్యం విక్రయాలు,వ్యాపారం చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనేలా చూడాలని మహిళలు కోరుతున్నారు.

# బహిరంగ వేలం భారీ ఆదాయం
## 30,500 పలికిన 11వ షాపు నెల ఒక్కింటికి బాడుగ



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి మరియు శ్రీ మదన వేణుగోపాలస్వామి దేవస్థానమునకు సంబంధించి ఒక్కొక్క షాపునకు శుక్రవారం ఉదయం 10 గంటలకు దేవస్థానం ఆవరణలో ఇన్స్పెక్టర్ జి ఏ సత్యనారాయణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కందుకూరు వారి సమక్షంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీగిరి రాజు నరసింహ బాబు చే బహిరంగ వేలం పాటలు నిర్వహించగా భుజంగేశ్వర స్వామి షాపు నెంబర్ 11నకు అద్దె నెల ఒక్కింటికి 30,500 చొప్పున వేలంపాటలో పాలపర్తి వెంకటేశ్వర్లు దక్కించుకోవడం జరిగింది. శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానం నకు చెందిన షాపు నెల ఒక్కింటి అద్దె 5000 చొప్పున గోపాల్ డ్రెస్సెస్ కొత్త హరినారాయణ వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ వేలం పాటలో షాపులు దక్కించుకున్న వారు ప్రతినెల క్రమం తప్పకుండా అద్దె చెల్లించి ఆలయాల అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు



# ఘనంగా తూర్పు వీధి కోదండ రామాలయం తృతీయ వార్షికోత్సవం తూర్పు వీధి కమిటీ



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : పామూరు పట్టణంలోని తూర్పు వీధి నందు గల కోదండ రామాలయం నిర్మాణం జరుపుకుని మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 23వ తేదీ మొదలుకొని 25 వరకు అనగా శని ఆది సోమ మూడు రోజులు విశేష పూజలు హోమాలు మరియు అభిషేకాలు జరుపబడును ప్రతిరోజు ఉదయము మొదలు సాయంత్రం వరకు పూజా కార్యక్రమంలో జరుగును మూడు రోజులు సోమ వారము శాంతి కళ్యాణము తదుపరి మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదానం కార్యక్రమము జరుగును సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరుగును కావున పట్టణ ప్రజలు మరియు తూర్పు వీధి యువకులు భక్తులు పాల్గొనవలని కమిటీ వారు కోరారు.

# అంగన్వాడి కార్యకర్తలు సమయపాలన పాటించాలి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్ ): కనిగిరి మండలం టమటం వారి పల్లి అంగన్వాడి కేంద్రం నందు గురువాజిపేట, వగ్గంపల్లి సెక్టర్ల సమావేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వీ.ఎస్ .పార్వతి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని, గర్భవతులు, బాలింతలకు ఫేస్ యాప్ పడిన వారికి మాత్రమే టేక్ హోమ్ రేషన్ ఇవ్వాలని, ప్రీస్కూల్ పిల్లలకు సిలబస్ ప్రకారం ప్రీ ప్రైమరీ విద్య బోధించాలని, స్టాకు రిజిస్టర్ ను ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని, పోషక పదార్థాలు వచ్చిన వెంటనే యాప్ లో నమోదు చేయాలని ,బాల సంజీవిని, పోషణ ట్రాకర్ యాప్ లో లబ్ధిదారులు సమానంగా ఉండాలని అన్నారు, గ్రామపంచాయతీ స్థాయిలో ఏర్పరచిన బంగారు బాల్యం టాస్క్ ఫోర్స్ కమిటీలలో మీరు కన్వీనర్లుగా ఉన్నారని , బాల్యవివాహాలు ,పిల్లలపై వేధింపులు, లైంగిక దాడులు జరిగితే వెంటనే అధికారులకు తెలియజేయాలని అన్నారు. తదుపరి నెలసరి నివేదికలను పరిశీలించి పూర్తి చేయించి తీసుకోవడమైనది. కార్యక్రమంలో సెక్టార్ కార్యకర్తలు 46 మంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):వరికుంటపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, రోడ్ యాక్సిడెంట్లు, హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన వరికుంటపాడు సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఎస్పీ, కావలి డిఎస్పి ఆదేశాలతో జిల్లావ్యాప్తంగా మాదకద్రవ్యాలు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలని ఆయన సూచించారు. ఆన్లైన్ యాప్ లతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మ్రోగనున్న 108 ఉద్యోగుల సమ్మె సైరన్!





టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- ప్రభుత్వం సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈనెల 25 తర్వాత ఎప్పుడైనా సమ్మె బాట పట్టనున్నట్లు ఏపీ 108 సర్వీస్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దర్గా మస్తాన్ వలి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పరిస్థితి దుర్భరంగా ఉందని మాత శిశు మరణాల రేటు తగ్గించడంలో 108 సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు. నిబంధనకు విరుద్ధంగా 12 గంటల పని విధానంతో పెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తూ ఉద్యోగులను ఆర్థికంగా మానసికంగా దెబ్బతీస్తున్నా రని రావలసిన బకాయిలను అడ్డుకట్టు వేయడం తద్వారా ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు కనీస అవసరాల మృగ్యమన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈ నెల 25 తర్వాత ఎప్పుడైనా రాష్ట్ర వ్యాప్త సమ్మెకు సిద్ధమని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమైన డిమాండ్స్ గురించి వివరిస్తూ :- 108 సర్వీసులను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని, జీవో నెంబర్ ఎంఎస్ 49 అమలు పునరుద్ధరించాలని, సర్వీస్ లో ఇప్పటికీ ఈఎంటిలుగా పనిచేస్తున్న వారి సర్వీసులను పరిగణలోకి తీసుకొని వైద్య ఆరోగ్య శాఖలోని డి ఎం ఈ ద్వారా మెడికల్ కాలేజీల్లో చేరుతున్న ఈఎంటి పోస్టుల్లో నియమించాలని, ప్రతినెల వేతనాలు 5వ తేదీ లోపు చెల్లించాలని, 108 వ్యవస్థలో కూడా 3 షిఫ్టుల్లో 8 గంటల పని విధానాన్ని అమలు పరచాలని, ప్రతి ఉద్యోగి జీతంపై 40 శాతం పెంపుదలను ఇంక్రిమెంట్ గా అందించి జులై 2024 నెల జీతం నుండి అమలు చేసి ఏరియర్స్ తో కలిపి ప్రస్తుత నెల వేతనంతో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏ ఎం ఎస్ సంస్థ ఇచ్చిన హామీల మేరకు వేతన స్లాట్స్ లను అప్ గ్రేడ్ చే యాలని, 108 వాహనాల మరమ్మత్తు సత్వరం చేయాలని, 108 సర్వీస్ లో పనిచేస్తున్న ఉద్యోగులు సహజ మరణం పొందినట్లయితే వారి కుటుంబాలకు 20 లక్షల ఎక్స్ గ్రిషియో ప్రభుత్వం ప్రకటించాలని, ప్రతి మండలంలో 108 అంబులెన్స్ లకు ఎంప్లాయిస్ కు కనీస అవసరాలు తీర్చుకునేందుకు ప్రతి మండలంలో శాశ్వత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేయడం జరిగింది.

## మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై జాగ్రత్త వహించాలి







ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): మాదకద్రవ్యాలు సైబర్ నేరాలు ఆన్లైన్ మోసాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమానాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు కాలేజీ విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని మిమ్మల్ని చదివిస్తున్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని అన్నారు. చదువుకునే యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఆన్లైన్ యాప్ లపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆన్లైన్ మోసాలకు ఎవరు బలి కావద్దని అన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ లు టి కిషోర్ బాబు, ఆర్ సుమన్, మధుసూదన్ రావు, పలువురు స్థానిక పోలీసులు, కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ తమిమ్ అన్సరియా!



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- మండల పరిధిలోని కొన్ని ఏడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చేపట్టిన డిజిటలైజెషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియా శుక్రవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఏసిఎస్ ల కంప్యూటరీకరణను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ నెలాఖరు నాటికి జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి డిసెంబర్ నుండి లావాదేవీలన్నీ కంప్యూటర్ ద్వారానే జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ కృష్ణ సీఈఓ బిందు ప్రత్యూష పి డి సి సి బ్యాంక్ ఎజిఎం సుభాని సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వైన్ షాప్ యజమానులకు పలు సూచనలు చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని మద్యం దుకాణాల యజమానులతో శుక్రవారం సాయంత్రం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహించిన, మద్యం దుకాణం వద్ద మద్యం తాగే వారిని ప్రోత్సహించిన, సిట్టింగుకు సహకరించినచో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తూ పట్టుబడితే ఐదు లక్షల పెనాల్టీ విధించడం జరుగుతుందని, రెండోసారి పట్టుబడితే లైసెన్సు రద్దు కావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణమధ్య వ్యాపారులు పాల్గొన్నారు.

# నిడమనూరులో జరిగిన గ్రామసభ!



టంగుటూరు మండలం రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- మండల పరిధిలోని నిడమనూరు గ్రామ పంచాయతీ ఆవరణంలో శుక్రవారం గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జి జోసెఫ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా 2025 - 26 సంవత్సరాలకు సంబంధించి పనులు గుర్తింపు ప్రధానంగా గ్రామంలో ఫారం పండ్లు రైతు వారి కుంటలు పొలాల చుట్టూ కందకాలు నూతనంగా చెరువు త్రవ్వకాలు తదితర పనులు గుర్తింపు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవో మారెళ్ళ సుభాషిణి జిల్లా అధికారి వెంకటస్వామి శ్రీకాంత్ సచివాలయ స్టాఫ్ ఎన్ఆర్ఐ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# : కనిగిరి.కొత్తూరులో హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం



కనిగిరి, రిపోర్టర్ జి.ప్రసాదరావు (శుభోదయం న్యూస్): కనిగిరి కొత్తూరులో కొలువైయున్న శ్రీ శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవంలో కనిగిరి లోని భక్తులందరిని పాల్గొనవలసిందిగా కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమం 23వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి ప్రారంభమవుతుందని దీనిలో భాగంగా 108 సార్లు పారాయణం చేస్తారని, ఈ కార్యక్రమంలో భక్తులు ఎవరైనా పాల్గొనవచ్చని కమిటీ వారు కోరారు. హనుమాన్ చాలీసా పారాయణం లో పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రు లగుదురని తెలిపారు.

# బంగారు మెట్టలో కమిటీ హాల్ నిర్మాణానికి స్థల పరిశీలన స్థలం పరిశీలిస్తున్న ఏఈ



బుచ్చయ్య పేట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): బంగారు మెట్ట స్థానిక విశ్వబ్రాహ్మణ కాలనీలో కమిటీ హాల్ ఏర్పాటు చేయుటకు శుక్రవారం హౌసింగ్ ఏఈ ప్రభు స్థల పరిశీలన చేశారు. కమిటీ హాల్ నిర్మించుటకు స్థలం కొలతలను కొలిచి అంచనా విలువను కట్టారు. స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ఆదేశాల మేరకు పది లక్షల రూపాయల విలువగల కమ్యూనిటీ హాలు నిర్మింస్తున్నారు. ఈ సందర్భంగా ఈ మాట్లాడుతూ ప్రతి నెల మొదటి తారీఖున సమావేశాలు ఏర్పాటు చేయుటకు ఈ కమిటీ హాలు ఎంతగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కమ్యూనిటీ హాల్ త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ తమరాన దాసు ఎంపీటీసీ యాల్లపు జగ్గారావు వర్క్ ఇన్స్పెక్టర్ దర్గా ప్రసాద్ విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి పంట పూత దశలో రైతులు జాగ్రత్తలుపాటించాలి



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మామిడి పంట పూత సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి జయ భరత్ రెడ్డి తెలియజేశారు.మండలంలోని టక్కోలు ,మాచుపల్లి , లింగంపల్లి ,కడపాయపల్లి గ్రామాల పరిధిలో మామిడి రైతులకు పూత సమయంలో పాటించవలసిన జాగ్రత్తల పై శుక్రవారం రైతులకి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో భాగంగా మామిడిలో ఒకేసారి పూత రావటం కోసం నవంబర్ డిసెంబర్ నెలలో 13 -0-45ఏ10 గ్రాములుం1.5 గ్రాముల జింక్ం1 గ్రాముల బోరా లీటర్ నీటికి కలిపి పిచికారి చేసినట్లు అయితే మంచి పూత పొందవచ్చు. అని అన్నారు. తేనెమంచి పురుగు నివారణకు పూత మొగ్గ దశలో బుప్రు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు చెన్నై వారి సారథ్యంలో తీసుకొచ్చిన టెక్నాలజీని పరిచయం చేస్తూ మామిడిలో అధిక దిగుబడుల కోసం ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు గురించి వివరించారు. అలాగే డ్రిప్ పరికరాల రాయితీ పైన ఇవ్వబడుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం మండలం రైతులు , సిబ్బంది వంశి,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు పదేపదే తొలగింపు,
## పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ సిబ్బంది



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : మండలంలోని కడప చెన్నై రహదారి కనుమలోపల్లి వద్ద రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తొలగించి ప్రభుత్వ భూమి చదును చేసిన రెవిన్యూ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడలేదని పలు విమర్శలు వెలబడుతున్నాయి కనుమలోపల్లి గ్రామం రెవిన్యూ పొలం సర్వే నెంబర్ 70/3 లో 70 సెంట్లు లోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా హెచ్చరిక బోర్డులు రెవిన్యూ సిబ్బంది ఏర్పాటు చేశారు. కొంతమంది భూ కబ్జా దారులు ఆ స్థలంలో జెసిబి యంత్రాలతో చదును చేసి రెవిన్యూ సిబ్బంది అమర్చిన హెచ్చరిక బోర్డు తొలగించారు. అధికారులు తక్షణమే తొలగించిన హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు తెలియజేశారు ఈ విషయంపై మండల ఇన్చార్జి తాసిల్దార్ మాధవి, లతను వివరణ కోరగా తొలగించిన హెచ్చరికబోర్డు ఏర్పాటు చేస్తామని సర్వేనెంబర్70/3 నందు ఎటువంటి పనులు చేయకూడదని అది ప్రభుత్వ స్థలం అని ఆమె అన్నారు.



## ఎరువులదుకాణాలు తనిఖీ చేసిన ఇంటర్నల్ స్క్వాడ్ అధికారులు



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : బోగోలు మండలంలోని పలు ఎరువులు, విత్తనాలు పురుగుమందుల దుకాణాలను శుక్రవారం ఇంటర్నల్ స్క్వాడ్ అధికారులైన కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు అనసూయ కావలి బోగోలు మండల వ్యవసాయ శాఖ అధికారులు లలిత విజయలక్ష్మిలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు దుకాణాలలోని రికార్డులు బిల్లులు పరిశీలించిన అనంతరం స్టాక్ రిజిస్టర్ కు గోడౌన్ లోని నిలువలకు తేడా వచ్చిన 15 లక్షల 27,700 విలువగల ఎరువుల అమ్మకాలను నిలిపివేశారు రికార్డులు సరిచేసిన అనంతరం తిరిగి అమ్మకాలు కొనసాగించుకోవచ్చని దుకాణాలలోని అన్ని ఎరువులు ఎంఆర్పి రేట్లకు విక్రయించాలని దుకాణా యజమానులకు సూచించారు.



# యువత మత్తు పదార్థాలకు బానిసకావద్దు - సిఐ



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : యువత మారకద్రవ్యాలకుదూరంగా ఉండాలని, మత్తుపదార్థాలకుబానిసలై బతుకు బండలుచేసుకోవద్దనికావలిసిఐ పాపారావు విద్యార్థులకు హితవుచెప్పారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాల విద్యార్థినివిద్యార్థులకు మారకద్రవ్యాల వినియోగంపై ఏర్పాటు చేసినఅవగాహనకార్యక్రమంలో ఆయనమాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతమత్తు పదార్థాలకుబానిసలైబ్రతుకుబుగ్గిపాలుచేసుకుంటున్నారన్నారు. విద్యార్థిదశలోనేఅప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు పట్లజాగ్రత్త వహించాలన్నారు. సోషల్ మీడియా, ర్యాగింగ్ కు దూరంగాఉండాలన్నారు. దేశ భవిష్యత్తుకుదిక్సూచియువతేనని, మహనీయులజీవితాలను ఆదర్శంగాతీసుకొని సమాజంలో మెలగాలనికోరారు. పై కార్యక్రమంలోబిట్రగుంట ఎస్ఐ భోజ్యా, జూనియర్ కళాశాలసిబ్బంది విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్మవారిపాలెంలో అక్రమమద్యం స్వాధీనం



కావలి: (శుభోదయం న్యూస్) : జలదంకిమండలంకమ్మవారిపాలెంలో శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గన్నవరపు వెంకటరమణయ్యను అరెస్టు చేసి అతని వద్ద నుండి 180 మిల్లి లీటర్ల పరిమాణం కలిగిన 16 మంజీరా బ్లూ విస్కీ బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు కావలి సర్కిల్ పరిధిలో ఎలాంటి అక్రమ మద్యం విక్రయాలు నిర్వహించిన, నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు పై దాడులలో నెల్లూరు ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ఎస్ ఐ కాలేషా వలి ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దోర్నాలలో వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్సై మహేష్



దోర్నాల, (శుభోదయం న్యూస్): దోర్నాలలో వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్సై మహేష్.సరైన పత్రాలు లేని 25 వాహనాలకు జరిమానా.ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనం నడపాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఎస్సై మహేష్...!!

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు టి కిషోర్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ పామూరు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):అక్రమ మద్యం నిల్వ ఉంచి బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించిన పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు. శుక్రవారం సాయంత్రం కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని ఇనిమెర్ల లో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 15 మద్యం (180 ఎంఎల్) బాటిళ్ల ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఎక్కడైనా అక్రమ మద్యం నిల్వ ఉంచిన, గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ మినీ జంబోరిలో గాయత్రి విద్యా నికేతన్ విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు.



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) నవంబర్-22: ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ వేడుకలలో భాగంగా. తెలంగాణ స్టేట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్. హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేది నుండి 11 వ తేది వరకు హైదరాబాద్ లో నిర్వహించిన. స్టేట్ మినీ జంబోరి లో పెద్దపల్లి పట్టణంలోని. గాయత్రి విద్యా నికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థినులు గైడ్స్ చంద్రకారి లయవర్ధిని. పొలవేని విష్ణుప్రియ లు. పాల్గొని ప్రశంసా పత్రాలు పొందినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో బాల్యం నుండే సేవా గుణాన్ని. దేశ భక్తిని పెంపొందించాలనే ఒక మంచి ఆశయంతో మా పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేము ఆశించిన దాని కన్నా ఎక్కువ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ గా తమ పేర్లను నమోదు చేసుకొని పలు సందర్భాలలో తమ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రశంసా పత్రాలు సాధించిన ఇరువురు గైడ్స్ ని. గైడ్ కెప్టెన్ స్రవంతి లను పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ప్రవీణ్ కుమార్ అభినందించి. వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్. ప్రిన్సిపాల్ విజయ్. రజియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## హుసేనాపురం లో రూ 85 లక్షల తో అభివృద్ధి పనులు...

### రూ 25 లక్షలు కల్వర్టు

### రూ 60 లక్షల తో సిమెంట్ రోడ్లు..

### పనులను పరిశీలించిన సర్పంచ్ సలహాదారుడు సుల్తాన్....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ) మండలం పరిధిలోనే హుసేనాపురం గ్రామంలో రూ 85 లక్షల తో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కేఈ కృష్ణమూర్తి డిప్యూటీ సీఎం గా ఉన్నప్పుడు ప్యాపిలి - పగిడిరాయి మెయిన్ రహదారి నుండి హుసేనాపురం గ్రామంలో కి రహదారి నిర్మించేందుకు నిధులు మంజూరు కావడం జరిగింది. అయితే పనులు ప్రారంభం కాకమునుపే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. దీంతో వైసిపి ప్రభుత్వం లో రోడ్డు నిర్మాణ పనులు జరగలేదు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారం లోకి రావడం తో ప్యాపిలి పగిడిరాయి మెయిన్ రోడ్డు నుండి హుస్సేనాపురంలోకి సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు స్థానిక శాసనసభ్యులు కెఈ శ్యాం కుమార్ రూ 85 లక్షలు నిధులు మంజూరు చేయించడం జరిగింది. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ నిర్మాణ పనులను ప్రారంభించారు. రూ 25 లక్షల తో కల్వర్టు నిర్మాణ పనులు చేపడుతున్నారు. అలాగే రూ 60 లక్షల తో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు కూడా చేపట్టేందుకు జెసిపి తో మట్టి పనులు చేయించడం ప్రారంభించారు. అభివృద్ధి పనులను పరిశీలించిన సర్పంచ్ సలహాదారుడు సుల్తాన్ హుసేనాపురం గ్రామంలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ సలహాదారుడు సుల్తాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామానికి సిమెంట్ రోడ్డు కల్వర్టు నిర్మాణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం ప్రకటిస్తున్నామన్నారు. ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు కెఈ శ్యామ్ కుమార్ కూడా గ్రామం తరపున తాము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పనులను నాణ్యతతో చేయించే విధంగా చూస్తామని తెలిపారు.

## ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి 50 లక్షల నిధులు



ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తన చొరవతో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 50 లక్షల నిధులు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా మంజూరు చేయించారు.శుక్రవారం ఒక ముఖ్యమైన సమావేశం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ మాధవిలతో ఐఓసీ జిల్లా సేల్స్ మేనేజర్ మహేష్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రికి అవసరమైన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూఈ నిధులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించడానికి ఉపయోగపడతాయని,గడచిన కొద్దికాలంగా ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తాయని అలాగే అందరి సహకారంతో మరిన్ని అభివృద్ధి చర్యలు చేపట్టి ప్రజలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు తెలిపారు. ఆసుపత్రి మెరుగైన వసతులు, వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థల ద్వారా ఈ విధంగా పెద్ద నిధులను అందించడం ప్రజలకు ఆరోగ్య సేవలు చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తోంది అని పేర్కొన్నారు.

## వినికిడి సమస్య ఉన్నవారికి ఉచిత మెగా వైద్య శిబిరం

ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : వినికిడి సమస్య లేని ధర్మవరం నియోజకవర్గం ' కొరకువినికిడి సమస్యలు ఉన్న వారికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. సంస్కృతి సేవా సమితి మరియు దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ వారు నవంబర్ 25 వ తేదీ సోమవారం పోతుకుంట రోడ్డులోని నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వినికిడి పరీక్షలు, వినికిడి చికిత్సలు మరియు మిషన్లు కొరకు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కావున ధర్మవరం నియోజకవర్గ ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయ సిబ్బంది కోరారు. మరిన్ని వివరాలకోసం ధర్మవరం నియోజకవర్గం ప్రజల దగ్గరలో ఉన్న లు మరియు ఆశా వర్కర్స్ ని సంప్రదించాలని తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి

### ఏపీ ఎస్ ఎఫ్- శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివ గౌడ్



ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్)పెండింగ్ లో ఉన్న మిస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని ఏపీఎస్ఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివ గౌడ్ డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా వారు పట్టణంలోని విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న మెస్ ఛార్జీలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వము లోని ఎస్సీ, బీసీ ,ఎస్టీ, మైనారిటీ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్ కాస్ట్ చార్జీలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. హాస్టల్లో 2,733 లలో 13,695 విద్యార్థులు ఉన్నారని, విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు పూర్తికావస్తున్న నేటి ఎన్డీఏ ప్రభుత్వం కదలిక లేకపోవడం దారుడు మన్నారు. నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటాయని ఇటువంటి నేపథ్యంలో నెల నెల ప్రభుత్వం నుంచి రావాల్సిన బెస్ట్ బిల్లులు విడుదల కాకపోవడంతో అప్పులు చేసి హాస్టల్లో నిర్వహించడం వార్డులకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం పెండింగ్ లో ఉన్న మూడు నెలల బిల్లులు కూడా విడుదల చేయాలని, చలికాలంలో ప్రతి విద్యార్థికి బెడ్ సీట్లు, మూడు జతల యూనిఫార్మ్ ,ప్లేట్లు పెట్టెలు ,బకెట్లు, రగ్గులు అందించాలని తెలిపారు. హాస్టల్ ల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని తెలిపారు. పదవ తరగతి ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనమును వెంటనే అమలు చేయాలని వారు తెలిపారు. ఈ డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుకృత్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శి దినేష్ స్వామి, కార్తీక్ తో పాటు పవన్ తదితరులు పాల్గొన్నారు.


## కిడ్నీ పరిశోధనా సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటాం

### శాసన సభలో ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : ఉద్దానంలో నిర్మించిన కిడ్నీ పరిశోధనా కేంద్రంలో సరిపడా స్పెషలిస్టులు, ముఖ్యంగా నెఫ్రాలజిస్టులు, సిబ్బందిని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో సరిపడా నియమించలేదని, ఐదేళ్ల కాలంలో దీని పట్ల ఏమాత్రం శ్రద్ధపెట్టలేదని ఆరోగ్య,కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం శాసన సభలో ఉద్దానం కిడ్నీ పరిశోధనా కేంద్రంపై సభ్యులు గౌతు శిరీష, కూన రవికుమార్ తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. ఉద్దానంలో కిడ్నీ సమస్య ఆందోళనకరమైన విషయమని, దీర్ఘకాలిక సమస్య అని అన్నారు. కిడ్నీ సమస్యలతో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ సమస్యపై గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో జార్జియాతో ఒప్పందాన్ని(ఎంఓయూ) కుదుర్చుకోవడం ద్వారా ఇక్కడ పరిశోధనా కేంద్రాన్ని నిర్మించాలని అప్పట్లో నిర్ణయించారన్నారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ ఆ ప్రాంతంలో పర్యటించాక దీనిపై జగన్ మోహన్ రెడ్డి దృష్టిసారించారన్నారుస్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో 2019 డిసెంబరులో ఆర్భాటంగా జగన్ మోహన్ రెడ్డి అక్కడ కిడ్నీ పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించారే తప్ప సరిపడా వైద్య నిపుణుల్ని, సిబ్బందిని నియమించలేదన్నారుఆరుగురు నెఫ్రాలజిస్టు లకు గాను కేవలం ఒక్కరే ఉన్నారని, యూరాలజీలో ఆరుగురు అవసరం ఉండగా నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అనిపిస్తే విభాగంలో 8 మందికి ఆరుగురు రేడియాలజిస్టులు నలుగురు ఉండాల్సి ఉండగా ఒక్కరు కూడా లేరు అని తెలిపారు. అన్ని విభాగాలలో మొత్తం 61 మంది ఉండాల్సి ఉండగా కేవలం 17 మంది మాత్రమే ఉన్నారని 44 పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ పోస్టులు పూర్తి కావడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అక్కడ సిలికా పురుగుమందుల అవశేషాలు తదితర సమస్యలు ఉన్నట్లు నిపుణుల బృందం గుర్తించిందని ప్రధానంగా జెనెటిక్స్ సమస్యలు ఉన్నట్లు కూడా తాము గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సురక్షితమైన నీరు వాడాలని వారు సూచించారు. నాన్ రికరింగ్ కింద 8.19 కోట్లు మేరా రావాల్సి ఉందని, దీని కారణంగానే జీతాలు కూడా చెల్లించలేదని విషయం వారు స్పష్టం చేశారు. అధికారులతో మాట్లాడి జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీకాకుళం మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్నందున స్పెషలిస్టులకు టీచింగ్ అనుభవాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ పథకం కింద 53 ఎన్టీఆర్ వైద్య సేవ కింద 217 డయాలసిస్ కేంద్రాలు మన రాష్ట్రంలో పనిచేస్తున్నాయని తెలిపారు. ఉద్దానం కిడ్నీ సమస్యపై పూర్తి స్థాయిలో సర్వే చేయించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా తెలిపారు. డయాలసిస్ రోగులకు ఇప్పటికే పదివేల రూపాయలు ప్రభుత్వం పెన్షన్ రూపంలో ఇస్తోందని మందులు వాడటానికి కూడా 5000 రూపాయలు ఇస్తే బాగుంటుందని సభ్యులు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని ఆర్థిక శాఖతో సంప్రదించాకే దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య ( శుభోదయం న్యూస్ ):-సింగరాయకొండ పోలీసులు దాడులు ముమ్మరం చేశారు. మండలంలో ఒకేరోజు 80 దుకాణాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మద్యం విక్రాలు, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న పలువురిని అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సింగరాయకొండ సిఐ హజరత్తయ్య పర్యవేక్షణలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై మహేంద్రా తెలిపారు. మండల పరిధిలోని వ్యక్తులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, బెల్ట్ షాపులు, అక్రమ మధ్య విక్రయాలు నిర్వహించిన సహించేది లేదని హెచ్చరించారు. మండల ప్రజలు తమ పరిసరాలలో ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే నేరుగా తనను సంప్రదించాలని ఎస్సై మహేంద్రా అన్నారు. శుక్రవారం నిర్వహించిన దాడులలో.. ఏఎస్ఐ మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్ షాకీర్, రమేష్, సుమన్, విజయ్, తిరుపతి స్వామి పాల్గొన్నారు.

## నారా లోకేష్ మరియు కింజరాపు రామ్మోహన్ నాయుడు తో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన



విజయనగరం-జిల్లా ప్రతినిధి- బొద్దాన.శ్రీనివాస్-(శుభోదయం న్యూస్):అసెంబ్లీ సమావేశాలు ఆఖరు రోజున మానవ వనరుల శాఖ, ఐటీ, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ గారిని వారి పేషీ యందు మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)నియోజకవర్గ అభివృద్ధి కొరకు గౌరవ మంత్రి గారితో ఎమ్మెల్యే బేబీ నాయన చర్చించారు.అదే సమయంలో అక్కడ కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ఉన్నారు. బొబ్బిలి నియోజకవర్గ పరిస్థితిని గురించి కొంతసేపు శ్రీ బేబీనాయన గారితో మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. అనంతరం వందేభారత్ రైలుకి బొబ్బిలిలో హాల్టు కల్పించాలని కేంద్ర మంత్రి గారిని కోరిన బేబీనాయన.

## మండలంలో జోరందుకున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### పాల్గొన్న టీడీపీ నేతలు కార్యకర్తలు, గ్రామ ప్రజలు



తనకల్లు , మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) : కదిరి నియోజవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు తనకల్లు గ్రామ పంచాయితీలోని గొల్లవారిపల్లి మరియు ఎస్సీ కాలనీ లో బూత్ కన్వీనర్లు శ్రీధర్ రెడ్డి,రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.టీడీపీ నాయకులు మాట్లాడుతూ::-తెలుగుదేశం పార్టీ ప్రతిష్టంగా తీసుకున్న ప్రమాద బీమా సభ్యత నమోదు కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టంగా ప్రవేశపెట్టిన ప్రమాద బీమా సభ్యత్వం నమోదును ప్రతి ఒక్కరూ చేసుకోవాలని బడుగు బలహీన వర్గాలకు చెందిన ముఖ్యంగా వెహికల్ నడిపేటోళ్లు ఫోర్ వీలర్స్ టూవీలర్స్ ఆటోలు బులోరా ఐచర్ ఆర్టిసి బస్సు తోలే డ్రైవర్లు క్లీనర్లు ప్రత్యేకంగా ఈ సభ్యత్వం చేసుకోవాలని సహజ మరణం మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు యాక్సిడెంట్ అయితే రెండు లక్షల రూపాయలు ప్రమాదంలో చనిపోతే ఐదు లక్షల రూపాయలు వర్తించే విధంగా తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు చేపట్టింది అదేవిధంగా కదిరి నియోజకవర్గంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలోకి తేవాలని మన శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పేరును రాష్ట్ర ముఖ్యమంత్రి గుర్తించే విధంగా ఉండాలని మొదటి స్థానంలోకి తేవాలంటే కదిరి నియోజకవర్గం లో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతిష్టంగా



తీసుకోవాలి తనకల్లు మండలం 17 గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జులు మాజీ సర్పంచులు మాజీ జడ్పీటీసీలు మాజీ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు వార్డు నెంబర్ తో సహా ముఖ్య నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి రమణారెడ్డి ఎక్స్ ఎమ్పిటిసి రెడ్డప్ప రెడ్డి,జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి శ్రీనివాసులు, హైదర్ వలీ, నిరంజన్ రెడ్డి, నరసింహులు, కదిరప్ప, ఆపరేటర్లు అజయ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో శ్రీ చైతన్య విద్యాసంస్థకు అనుమతి ఇవ్వకూడదు

### పిడిఎస్ యు -టిఎస్పి విద్యార్థి సంఘాల డిమాండ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): బాన్సువాడ నియోజకవర్గంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(స్టూడెంట్) పిడిఎస్ యు తెలంగాణ విద్యార్థి పరిషత్ టిఎస్పి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బాన్స్ వాడ పట్టణం లో శ్రీ చైతన్య విద్యాసంస్థకు అనుమతిని ఇవ్వొద్దని డీఈవో రాజు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎన్. బాల్ రాజ్ టిఎస్పి జిల్లా అధ్యక్షుడు మావురం శ్రీకాంత్ మాట్లాడుతూ స్థానిక బాన్సువాడ పట్టణంలోకి శ్రీ చైతన్య విద్యాసంస్థకు అనుమతిని నిరకరించాలని, ఎందుకంటే ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలల్లో అనేకమంది విద్యార్థులు అక్కడి సిబ్బంది వేధింపుల వల్ల ఫీజుల వేధింపుల మూలంగా ప్రాణాలు కోల్పోతున్నారు. అలాగే ఇక్కడ బాన్స్ వాడ లో చాలా మంది విద్యార్థులు రైతు కుటుంబాలకు చెందినవారే ఉంటారు.ఇక్కడ అందరూ వారి యొక్క పంటలపైనే వారి జీవన ఆధారాలు ఉంటాయి. ఇప్పుడు ఈ విద్యాసంస్థ ఇక్కడికి వస్తే లక్షల్లో ఫీజులు కట్టలేక అటు తల్లితండ్రులు ఇటు పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడినట్లే అవుతుంది. కాబట్టి ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టకూడదని ఈ సందర్భంగా డిఈఓ కు విజ్ఞప్తి చేయడం జరిగింది. కాదని అనుమతి ఇస్తే మా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంత పెద్ద ఆందోళన కార్యక్రమాలకైన వెనకాడబొమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమం లో పిడిఎస్ యు ఎస్ నాయకులు విట్టల్ పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబాన్ని పరమర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన గడ్డ లక్ష్మణ్ నిన్నటి రాత్రి హాసన్ పల్లి గ్రామం వద్ద ద్విచక్రవాహనం పై నుండి క్రింద పడి గాయాలయ్యాయి. విషం తెలుసుకున్న వెంటనే మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ నిన్న రాత్రి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని నాగేశ్వర రావు హాస్పిటల్లో ఉన్న బాధితుడిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.అలాగే ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ నాగేశ్వర రావు తో బాధితుడి గడ్డ లక్ష్మణ్ పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, బాధితుడి బీద కుటుంబం ఆర్థిక పరిస్థితి గురించి వివరించారు.అలాగే డాక్టర్ నాగేశ్వర రావు గారిని మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. ఆయనతో పాటు మాజీ జడ్పీటీసీ సామల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు కిరణ్, అన్నసాగర్ యూత్ ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలి

### తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు స్వామి



రేగొండ, మండలం రిపోర్టర్ - మంతెన సురేష్(శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాలస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఎరుకల కులస్తులు ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కులస్తులను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో, జిల్లాల స్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ లను నియమించాలని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి దాని ద్వారా ఎరుకల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

శుభోదయం



# పలు కుటుంబాలను పరామర్శించిన మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన గడ్డ లక్ష్మణ్ గారికి ఆక్సిడెంట్ అయిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ నందు వారిని పరామర్శించడం జరిగింది. అలాగే శివపూర్ గ్రామానికి చెందిన ఒడ్డే ప్రభాకర్ అమ్మమ్మ కాలు విరిగిన విషయం తెలుసుకొని వారిని కూడా పరామర్శించడం జరిగగింది.

# జీడికే 2 ఇంక్లైన్లో లో హెచ్ఎంఎస్ గేట్ మీటింగ్

## ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) స్థానిక జీడికే 2 ఇంక్లైన్ లో రాంచందర్ పిట్ సెక్రటరీ అధ్యక్షతన హెచ్ఎంఎస్ గేట్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ కార్మిక సమస్యల గురించి మాట్లాడుతూ సింగరేణి ఎన్నికలు జరిగి సంవత్సరము అవుతుంది గెలిచిన సంఘాలు మేనేజ్మెంట్ కు వత్తాసు పలుకుతూ ఇప్పటివరకు ఒక్కపని కూడా చేయలేదు. గోదావరిఖనిలో సింగరేణి కోటర్సులను ఇష్టం వచ్చినట్టు కూల్చివేసిన మేనేజ్మెంట్ గాని, యూనియన్లు గాని నోరు మెదడం లేదు ఒక హెచ్ఎంఎస్ మాత్రమే దీనిపై స్పందిస్తూపోరాటం చేస్తుంది. జీడీకే 2 ఇంక్లైన్ లో ముగ్గురు మేనేజర్లు పనిచేస్తున్నారు. జీడికే 2 ఇంక్లైన్ నుండి 2%ూ% కు అలాగే 2%ూ% నుండి 2 ఇంక్లైన్ కు ఇష్టం వచ్చినట్టు బదిలీలు చేస్తున్నారు. ఒకే కార్మికునికి ఒకే పని చెప్పకుండా గంటకో చొప్పున నాలుగైదు పనులు చెపుతున్నారు. మేనేజర్లు అండర్ గ్రౌండ్ లో పని స్థలాలను ఏర్పాటు చేయకుండా సర్ఫేస్ పైన ఉంటూ కార్మికులు ఏం చేస్తున్నారు ఎక్కడుంటున్నారు ఎటు పోతున్నారు ఏమి తింటున్నారు అని వారి షెడ్ల కాడికి పోయి వాకప్ చేయడం తప్ప ఏమి పని చేయడం లేదు. ఎక్కడన్నా పనులు పెట్టిన ఇన్స్పెక్షన్ లేకుండా చేస్తున్నారు. కొంతమంది సూపర్వైజర్లు వాట్సాప్ లో డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నారు. ఇది వెంటనే బంద్ చేయాలి గుడి పేరు మీద డబ్బులు వసూలు చేసి యూనియన్లకు ఇవ్వడం ఇది చట్ట విరుద్ధం గుడికి ఈ డబ్బులు మళ్ళించకుంటే మీరు జైలుకుపోవడం ఖాయమని హెచ్ఎంఎస్ హెచ్చరిస్తుంది.తొత్తులుగా పనిచేసే కార్మికులకు లైట్ పనులు చెప్పి సీనియర్ కార్మికులకు కష్టమైన పనులు చెప్పడం అన్యాయం కాబట్టి వెంటనే సీనియర్ కార్మికులు న్యాయం చేయాలి. డిప్యూటేషన్ దంద బందు చేసి సీనియర్ కార్మికులను ఆ స్థానంలో వెంటనే పర్మినెంట్ చేయాలి. సేఫ్టీ ఆఫీసర్ వారికి సంబంధించిన బృందం మైన్ లో దిగకుండానే ఇన్స్పెక్షన్ చేసినట్లు రిపోర్టులు ఇస్తున్నారు. ఆఫీసర్ల, ఏఐటీయూసీ యొక్క నియంతృత్వం ఎక్కువ అయిపోతుంది కావున ఈ పద్ధతి మానుకోవాలని హెచ్ ఎం ఎస్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి అధ్యక్షులు శ్రీ జక్కుల నారాయణ, బ్రాంచ్ సెక్రెటరీ కొమురయ్య , మనికంట, జీడీకే. 11 ఫిట్ సెక్రటరీ కుమారస్వామి, కరీంబాబా, శ్రీధర్ రాజేష్, బోయిని శ్రీనివాస్, కరీం, శ్రీనివాస్ యాదవ్, సతీష్, సురేష్, గోపాల్, లక్ష్మయ్య, శంకర్,సలీం, హబీబ్ ఖాన్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని ఆహార పదార్థాలు అమ్ముతున్నారని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కు ఫిర్యాదు

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్

## జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నాణ్యతలేని ఆహార పదార్థాలు అమ్ముతున్నారని శుక్రవారం రోజున రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కిరణ్ గారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. లక్ష్మీ నగర్, 5 ఇంక్లైన్, తిలక్ నగర్, సెంటర్లలో మిర్చి బండ్ల నాణ్యతలేని ఆయిల్ వాడుతున్నారు. అలాగే బిర్యానీ సెంటర్లలో శేవర్మలపేరిట, బెల్లం ఛాయ్ పారిశ్రామిక ప్రజల ఆరోగ్యాలు చెలగాటమాడుతుందని"" నేషనల్ హ్యూమన్ రైట్స్%ు% జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ "రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో ప్రజల కంప్లైంట్ మేరకు శుక్రవారం రోజున ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు కిరణ్ జి, వైస్ ప్రెసిడెంట్ కర్రే ఆవుల రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా

## నవంబర్ 26 న జరిగే నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయండి.

### ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ




గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) నరేంద్ర మోడీ సర్కార్, కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనల్లో భాగంగా పెద్దపల్లి లో జరిగే నిరసన ప్రదర్శన లో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టీ యు, ఏ ఐ కే ఎం ఎస్ సంఘాల ఆధ్వర్యంలో అంతర్గాం మండల కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో జరిగినఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలనఎన్నికల వాగ్దానాలు విస్మరించి, అన్నదాత రైతన్నకు, సంపద సృష్టికర్త కార్మిక వర్గానికి మరణ శాసనం లిఖించాడని అన్నారు. ఉపాధి భద్రత అంటూ ప్రగల్బాలు పలికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలని బహిరంగంగా అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు, బడా పారిశ్రామికవేత్తల ముసుగులో ప్రజా సంపదను కొల్లగొడుతున్న వారికి మోడీ అండగా నిలుస్తున్నారని, ఈ తొమ్మిది సంవత్సరాల్లో బిజెపి 13 లక్షల 86 వేల రూపాయలు పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ ప్రకటించి, కార్మికుల కనీస వేతనం అమలు చేయకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు,దేశ సంపద లో 40 శాతం సంపద ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకృతమై ఉందని ఆయన తెలిపారు. ప్రజలపై పన్నుల భారం, కార్పొరేట్లకు భారీ నజరానాలు ప్రకటించి, కార్మిక , కర్షకులకు కన్నీళు మిగిల్చిన మోడీని చరిత్ర క్షమించదని అన్నారు, ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో భారత దేశ పరిస్థితి ఆకలిలో107, పర్యావరణంలో 180 స్థానంలో ఉండడానికి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను, వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను మోడీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, సంక్షేమ పథకాలకు నిధుల కోత విధిస్తూ, ప్రజల్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తూ, మత భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని, కార్మిక వర్గం ఐక్యంగా మోడీ కుట్రలను ఓడించాలని, 2024 నవంబర్ 26 న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో రైతు-కూలీలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ ఎడ్ల రవికుమార్, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు చంద్రయ్య, టి రాజ కొమురయ్య, బొంతు ఆనంద్, సమ్మెట తిరుపతి, ఎల్ శంకర్, నరసయ్య.తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలింపు వాహనాలకు జరిమానా

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి(శుభోదయం న్యూస్) : పెద్దపెల్లి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 149 వాహనాలను నిర్బంధించి నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం నవంబర్ 21 నాటికి పెద్దపల్లి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 86 ట్రాక్టర్లు, 63 టిప్పర్లను పట్టుకొని కేసులు బుక్ చేశామని, వీరి వద్ద నుంచి ఇప్పటి వరకు 25 లక్షల 99 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేశామని అన్నారు.ఇక నుంచి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్ నుంచి 25 వేల రూపాయలు, టిప్పర్ నుంచి లక్ష రూపాయల జరిమానా వసూలు చేయడం జరుగుతుందని, ఇదే కాకుండా అక్రమ ఇసుక రవాణా దారుల పై సెక్షన్ 379,21 ఎంఎండిఆర్ యాక్ట్ 1957 , పీడి యాక్ట్ ల క్రింద కేసు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇసుకను ఆన్ లైన్ ద్వారా సాండ్ ట్యాక్సీ నందు బుక్ చేసుకోవాలని, బుక్ చేసుకున్న 24 గంటలలో ఇసుక డెలివరీ చేయడం జరుగుతుందని, సాండ్ ట్యాక్సీ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# సైబర్ నేరాలపై ఖని విద్యార్థులకు అవగాహన







పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి(శుభోదయం న్యూస్) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇన్స్ పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ క్రైమ్ పై అవగాహన నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి సిఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని, ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, మన సెల్ ఫోన్ నెంబర్, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, తదితర వినియోగాలకి అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిదంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ %ూాఖ% ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్ , సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల కి గాని టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో రామగుండం నగరపాలక సంస్థ ప్రజలు సహకరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ మరియు కమిషనర్ అరుణశ్రీ



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) రామగుండం నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో రామగుండం నగరపాలక సంస్థలో ఎన్నిమమరేటర్ కి మీకుటుంబ వివరాలు ఇవ్వడంలో సహకరించగలరు. మరియు ఇంకా సర్వే కానటువంటి కుటుంబానికి సంబంధించిన వ్యక్తులు మీ వార్డు సంబంధిత ఎన్ మారేటర్ ని సంప్రదించి మీ వివరాలను నమోదు చేసుకోగలరని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం, స్థానిక అదనపు కలెక్టర్ మరియు కమిషనర్ రామగుండం నగరపాలక సంస్థ శ్రీమతి జల్ల అరుణశ్రీ గారు తెలిపినారు.

# యూట్యూబ్ అసోసియేషన్ జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కు సన్మానం

## మండల అధ్యక్షుడు సాయిబాబా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): పవర్ ఆఫ్ యూట్యూబ్ అసోసియేషన్ జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన రాజగౌడ్ కు సన్మానం చేసిన ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గౌలపల్లి సురేఖ మల్లేష్, వెళ్ళుట్లపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు యాదవ్ఎల్లారెడ్డి పవర్ ఆఫ్ యూట్యూబ్ అసోసియషన్ జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా నియమితులైన గ్రూప్ ఆఫ్ చైర్మన్ కొయ్యల రాజ గౌడ్ గారినిఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా ఘనంగా సన్మానించారు. రాజ గౌడ్ జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ వెళ్ళుట్ల గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి...




దోమ మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్):దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని చాకలి నందయ్య మనువాడు దేవాన్ష్ మొదటి జన్మదిన వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని కుమారుడిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మల్లేశం,దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి, పరిగి,చౌడాపూర్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,సుధాకర్ రెడ్డి, కుల్కచర్ల మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ కారణం శ్రీకాంత్ రావు,సుధాకర్ రెడ్డి,సంతోష్, మడుగు పాండు,చాకలి నర్సింలు, దుద్యాల వెంకటయ్య,బంక శ్రీనివాస్, అమర్నాథ్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివారెడ్డి పల్లి, బస్పల్లి అంగన్వాడీ కేంద్రలను ఆకస్మిక తనికి చేసిన ఎంపీడీవో

## మహేష్ బాబు....



దోమ మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్ ): ప్రాథమికోన్నత పాఠశాల శివారెడ్డి పల్లి మరియు బస్పల్లి పాఠశాలలను మధ్యాహ్న భోజన కార్యక్రమం మెనూ ప్రకారం ఏజెన్సీ వారు చేస్తున్నారా లేదా అని తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా బియ్యంలో పురుగు లేకుండా చూడవలసిన బాధ్యత ఏజెన్సీ వారిపై మరియు సంబంధిత ప్ర ధా నో పా ధ్యా య ు ల ు ఉపాధ్యాయులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే మరియు రెండు మూడుసార్లు బియ్యమును కడిగి వండవలసిందిగా సంబంధితు లకు ఆదేశించడం తెలియజేయడం జరిగింది . వాడే ప్రతి వస్తువు కూడా శుభ్రంగా కడిగి ఉపయోగించవలసిందిగా కోరడమైనది.అనంతరము అంగన్వాడీ సెంటర్లను వారికి సరఫరా కాపాడుచున్న బియ్యము, పప్పు, పాలు, గుడ్లు, బాలామృతం మరియు ఇతర పదార్థాలు వాటి డేట్ ను చూసి మాత్రమే ఉపయోగించవలసిందిగా ఆదేశించడం జరిగినది . ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, సమీరా, ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు..

# యథేచ్ఛగా ప్రభుత్వ భూముల కబ్జా, హైకోర్టు నుండి అధికారులకు నోటీసులు,

## కౌంటర్ దాఖలు చేయకుండా చోద్యం చూస్తున్న అధికారులు



(శుభోదయం న్యూస్) :ఈరోజు కబ్జాదారుల కబంధ హస్తాల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని బెల్లంపల్లి తాసిల్దార్ గారికి ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని,పాలిటెక్నిక్ కళాశాల ముందు గల దాదాపు 20 లక్షల రూపాయలు విలువ చేసే భూమి,అలాగే 2వ వార్డ్ ఇందిరమ్మ కాలనిలోని అంగన్వాడీ సెంటర్ కు సంబందించిన భూమిని కొంతమంది అధికారుల,ప్రజాప్రతినిధుల అండదండలతో అడ్డు, అదుపు లేకుండా కబ్జా చేస్తున్నారని,నకిలీ పేపర్స్ సృష్టించి కోర్టులను సైతం బురిడీ కొట్టిస్తూ స్టే ఆర్డర్స్ తీసుకువస్తున్నారని,అధికారులకు పలుసార్లు విన్నవించిన కేవలం వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప ఫలితం లేకుండా పోతుందని,అధికారులను ప్రశ్నిస్తే అవి కోర్టులో ఉన్నాయని ఏమి చేయలేమని చేతులు దులుపుకుంటున్నారని,ప్రభుత్వ భూమని తెలిసిన ఏమి చేయలేక పోవడమే కాక కబ్జా దారులు అధికారులకు పంపిన కోర్టు ఆడర్స్ కు బదులు వీరు తిరిగి కౌంటర్ దాఖలు చేయకుండా చోద్యం చూస్తూ ఉండటం వల్ల కబ్జాదారులు ఇదే అదునుగా భావించి నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అడ్డుకోవడంలో విఫలమయ్యారని,ఇప్పటి వరకు ఎంతమంది ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారని అధికారులకు కంప్లీట్ చేశారో,ఎంతమంది కోర్టు నుండి నోటీసులు చూపెట్టారో,పంపారో,ఎన్ని అక్రమ కట్టడాలు కూల్చివేశారో,కోర్టుల నోటీసులు పంపించిన భూములు ప్రభుత్వ భూముల, ఇతర భూముల ఏమైనా గుర్తించారో,ప్రభుత్వ భూములైతే ఎన్నింటిపై కోర్టులో వీరికి వ్యతిరేకంగా కౌంటర్లు దాఖలు చేశారో,ఎంతమంది పై క్రిమినల్ కేసులు బుక్ చేశారో వీటన్నింటిపై అధికారులు శ్వేత పత్రం విడుదల చేయాలని,ప్రభుత్వ భూములను కాపాడాలని నిజమైన నిరుపేదలకు పంచాలని లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కార్యదర్శులు ఆరెపల్లి రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని పట్టణంలో మహిళా సంఘాల తో వీ-హబ్ ప్రతినిధులు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) నవంబర్-22స్వశక్తి మహిళా సంఘాల చే ఏర్పాటు చేసే వ్యాపారాల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష. మంథని పట్టణంలోని ఏ.ఎల్.ఆర్ కన్వెన్షన్ హాల్ లో మహిళా సంఘాల తో వీ-హబ్ సీఈఓ పి.సీత. ఇతర ప్రతినిధులు నిర్వహించిన



కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలకు వివిధ రంగాల్లో ఉన్న ప్రావీణ్యం. మహిళా సంఘాలకు ఉన్న అవసరాలు మొదలగు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళా సంఘాల అవసరాలు తెలుసుకున్న వీ-హబ్ బృందాలు మరో వారం రోజుల్లో మరో సారి పర్యటించి ఒక్కొక్క సంఘంతో నేరుగా ఇంట్రాక్ట్ అవుతూ వ్యాపార అభివృద్ధికి పాటించాల్సిన సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తారని అన్నారు. మంథనిలోని మహిళా సంఘాలు ఆదర్శంగా నిలుస్తూ వ్యాపారాలు లాభసాటిగా చేయాలనే ఉద్దేశంతో వారికి అవసరమైన సహాయ సహకారాలు. మార్కెటింగ్ సౌకర్యం మొదలగు అంశాలలో శిక్షణ అందించేందుకు వీ- హబ్ కృషి చేస్తుందని అన్నారు.జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే వ్యాపారాలకు మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు.వీ-హబ్ ప్రతినిధులు అందించే సహకారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని. మన జిల్లాలో మహిళా సాధికారత దిశగా మనమంతా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీ-హబ్ పోషకులు జహీద్ అక్తర్ షేక్. ముఖ్య సంపాదకులు సజ్జ ఉహ. సభ్యులు ప్రసన్న శ్రీరామ్. సాయిరాం. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్. సంబంధిత అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడిన ఒకరికి రెండు రోజులు ట్రాఫిక్ డ్యూటీల శిక్ష



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): నవంబర్-22మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల తీర్పు నిచ్చారు. శుక్రవారం వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ మొత్తం 17 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి ఎన్ .మంజుల 17 మందికి 20,400 వేల. నాలుగు వందల రూపాయల జరిమానా విధించారు. అయితే అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన సుల్తానాబాద్ మండలం మంచిరామి. గ్రామానికి చెందిన అవూల. రమేష్ రూ.1000 రూపాయల జరిమానా తో పాటు సామాజిక సేవలో భాగంగా రెండు రోజులపాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పునిచ్చారు. శని, ఆదివారాల్లో. రమేష్ ట్రాఫిక్ విధుల్లో ఉపయోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

## ఆర్థిక సామాజిక సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి
## దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్




మెదక్ జిల్లా (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్థిక సామాజిక సర్వే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం అక్బర్ పేట భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో తన స్వగృహంలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో ఏన్యుమరేటర్ రాజేశ్వర్ ప్రసాద్ గారికి వారి కుటుంబ వివరాలు అందజేశారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం కోసమే ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిందని ఆయన తెలిపారు.

## దసరా ఉత్సవాల్లో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



పాపన్నపేట,మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్):గిరిజనుల దసరా ఉత్సవాల్లో భాగంగా పాపన్నపేట మండలం లోని మొదల కుంట తండాకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు.మొదల కుంట



తండాలోని ఆలయంలో జగదాంబ మాత ను,సేవా లాల్ మహారాజ్ ను దర్శించుకున్నారు.అనంతరం శంకర్ నాయక్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.తదనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,గోవింద్ నాయక్,ఆకుల శ్రీనివాస్,శ్రీకాంత్ అప్ప,గౌస్,నరేందర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,గణేష్,లక్ష్మణ్ విట్టల్,ఆబేద్ హుస్సేన్,గిరిజన సోదరులు తదితరులు ఉన్నారు.

## నూతన డిఈ, ఏడీ లను సన్మానించిన ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు సాయిబాబా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):-ఎల్లారెడ్డికి నూతనంగా వచ్చిన ఎల్లారెడ్డి డిఈ, ఏడి లకు వెళ్ళుట్ల, వెంకటపూర్ గ్రామనికి చెందిన గ్రామ రైతులు గత ఆరు నెలలు నుండి 15 బుడ్ల నుండి 63కి మార్చుటకు విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉన్న రైతుల సమస్య ఎమ్మెల్యే ద్రుష్టి కి చేరడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి స్థానిక మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా ను ఆదేశించారు. డీఈ కార్యలయానికి వెళ్లి సమస్య ను పరిష్కారం చేయాలని కోరడం తో డిఈ స్పందించి వారంలో 63 పెట్టడం జరుగుతుంది. అని డీఈ తెలిపారు.ఈకార్యక్రమంలోభాగంగా మండలం అధ్యక్షుడు సంతోష్ తో నూతనంగా వచ్చిన డిఈ, ఏడి లకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెళ్ళుట్ల వెంకటాపూర్ మాజీ సర్పంచ్ గౌల పల్లి సురేఖ మల్లేష్, రైతులు కాశీరం, కిష్టం రాజు,పరందాములు పాల్గొన్నారు.

## ఖాద్రీ నృసింహున్ని దర్శించుకున్న ప్రముఖ టీవీ యాంకర్ రవి



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): ఈరోజు కదిరి పట్టణంలో స్వయంభువుగా ప్రహ్లాద సమేతంగా వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని సినీ నటులు,ప్రముఖ టీవీ ఛానల్ యాంకర్ రవి గారు దర్శించుకున్నారు.వీరికి శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అధికారుల,అర్చకులు శ్రీ వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ అర్చకులు శ్రీ నరసింహ వైభవం , ఖాద్రీ క్షేత్ర పురాణం గురించి వివరించారు.నేడు కదిరి పట్టణంలో మాధవ గురుకులంలో ఆడాళ్ళు మీకు జోహార్లు అనే కార్యక్రమం నిమిత్తం ఆయన కదిరికి విచ్చేసారు.ఆయనతో పాటుగా లక్ష్మణ కుటాల,రాజేంద్ర,అరవింద్,గణేష్ నాయక్,చక్రి, కార్తిక్,శివకుమార్,దిలీప్,కళ్యాణ్ , హరి ప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు సరైన సదుపాయాలు కల్పించడంలో ఆలయ అధికారుల నిర్లక్ష్యం

రాయల్ పీపుల్స్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ లక్ష్మణ కుటాల




తనకల్లు (శుభోదయం న్యూస్)శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ప్రహ్లాద సమేతంగా వెలసిన క్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం.శ్రీ వారి దర్శనం కోసం నిత్యం కర్ణాటక , తమిళనాడు,తెలంగాణ వంటి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఈ ఆలయానికి విచ్చేస్తూ ఉంటారు అటువంటి పుణ్యక్షేత్రంలో భక్తులకు సరైన వసతులు కల్పించడంలో ఆలయ అధికారుల నిర్లక్ష్యం కనపడుతోంది.ఖాద్రీ పురాణం ప్రకారం శ్రీ వారిని ప్రహ్లాద సమేతంగా దర్శనం చేసుకుంటేనే మోక్షం లభిస్తుంది అని పురాణాల్లో స్పష్టంగా ఉంది కానీ ఆలయ అధికారులు మాత్రం కరోనా ఆంక్షలు ఉన్నప్పుడు కొనసాగిస్తున్న పద్ధతులనే నేటికీ కొనసాగించడం భక్తులకు ఆవేదన కలిగిస్తోంది.శ్రీ వారి దర్శనం కోసం వచ్చే భక్తులు ప్రహ్లాదుల వారు కనిపించడం లేదని ఎన్నిసార్లు చెప్పినా ఆలయ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం గమనార్హం.ఇప్పటికైనా ఆలయ అధికారులు శ్రీవారిని ప్రహ్లాద సమేతంగా దర్శించుకోవడానికి భక్తులకు అవకాశం కల్పించాలని , గోసంరక్షణ పేరుతో భక్తుల వద్ద సేకరిస్తున్న విరాళాలకు తగ్గట్టుగా కదిరి పట్టణానికి 2 లేదా 3 కిలోమీటర్ల పరిధిలో గోశాలను ఏర్పాటు చేసి గోవులను గోశాలకు తరలించాలని , శ్రీ వారి తీర్థాలలో అతిపరమ పవిత్రమైన భృగుతీర్థం ( కోనేరు ) అభివృద్ధి పనులు పూర్తి చెయ్యాలని, భక్తులకు ఇబ్బంది కలగకుండా సరైనా పార్కింగ్ సదుపాయాన్ని కల్పించాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ మరియు హిందూ ధార్మిక సంస్థల ద్వారా ఆలయ కార్యనిర్వహణ అధికారికి,అధికారులకు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ ,సోమ శేఖర్, ప్రశాంత్ రాయల్ , గణేష్ నాయక్ , జిల్లా కో ఆర్డినేటర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాల కేసులను సేదించిన పోలీసులు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):నెల్లూరు జిల్లా వలేటివారిపాలెం మండలం పరిధి లోని అయ్యవారిపల్లి గ్రామం నందు ఈ నెల 7 తేదిన మద్దులూరి ప్రభాకర్ ఇంట్టికి తాళం వేసిన సమయం లో తలుపులు పగలకొట్టి బీరువాలో ఉన్న సుమారు 83 గ్రాముల బంగారంను అదేవిధంగా జులై నెలలో మండల పరిధిలోని బడేవారిపాలెం గ్రామంలో పొడపాటి రమణమ్మ ఇంట్టికి తాళం వేసిన సమయంలో దొంగతనం చేసి వాహనం పై వెళ్లారని. దొంగతాలను ఛాలెంజ్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలమేరకు గుడ్లూరు సీఐ ఆధ్వర్యంలో వలేటివారిపాలెం మండల ఎస్సై మరిదినాయుడు తన సిబ్బంది తో శుక్రవారం ఇరువురు నిందితులను కందుకూరు పామూరు రోడ్డు కూడలి వద్ద సంచారిస్తుండగా వారిని పోలీసులు అదుపులో తీసుకోని విచారణ చేసి వారినుండి దొంగలించబడిన 110 గ్రాముల బంగారం, 900 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్టు.వాళ్ళు పాత నేరస్తులని ముద్దాయి పేర్లు గుంటూరుకి చెందిన చిల్లర సురేష్, 38 సవత్సరాలు, కావాలికి చెందిన సయ్యద్ ఫయాజ్ 22సవత్సరాలు వీరి ఇద్దరిపై పలు జిల్లాలో దొంగతల కేసులు ఉన్నాయని. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు కందుకూరు డిఎస్పీ సిహెచ్ బాలసుబ్రహ్మణ్యం శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్బంగా డిఎస్పీ వలేటివారిపాలెం ఎస్సై మరిదినాయుడు, కానిస్టేబుల్ జై మురలీకృష్ణ, ఎన్ కిషోర్,బి మహేంద్రలను అభినందించారు.

## నారా లోకేష్ ని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ లో ప్రజా పద్దుల కమిటీ కమిటీ ఓటింగ్ అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు ఎమ్మెల్యే శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు

## తమ షాపును పడగొట్టడంపై మహిళ ఆందోళన



పరవాడ, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం గ్రామంలోని బీసీ కాలనీలో 13 ఏళ్లుగా తాను మటన్ షాపు నడుపుకుంటున్నానని, ఆ షాపును ఈరోజు రెవిన్యూ అధికారులు పాడగొట్టారని షేక్ పాతిమాభి ఆందోళన వ్యక్తం చేసింది. తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలియజేసింది. గ్రామ కంఠం పరిధిలో అనేక షాపులు ఉన్నప్పటికీ తమ షాపును ధ్వంసం చేసారని, ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చెయ్యాలని వేడుకుంది.

## 17.7 బిలియన్ డాలర్లు పతనం..
## 657.89 బిలియన్ డాలర్లకు ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు..!



ఈ నెల 15తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 17.7 బిలియన్ డాలర్లు పతనమై 657.89 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు మరోమారు తగ్గుముఖం పట్టాయి. ఈ నెల 15తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 17.7 బిలియన్ డాలర్లు పతనమై 657.89 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల ఎనిమిదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు తగ్గి 675.65 బిలియన్ డాలర్లకు చేరాయి.ఈ నెల 15తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వల్లో ప్రధానమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏఎస్) 15.5 బిలియన్ డాలర్లు క్షీణించి 569.84 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. బంగారం రిజర్వు నిల్వలు 2 బిలియన్ డాలర్లు తగ్గి 65.7 బిలియన్ డాలర్ల వద్ద ముగిశాయి. ఇక స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్డీఆర్ఎస్) 94 మిలియన్ డాలర్లు పతనమై 18 బిలియన్ డాలర్ల వద్ద నిలిచాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 51 మిలియన్ డాలర్లు క్షీణించి 4.2 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

## చలికాలంలో రోజూ గుప్పెడు పల్లీలను తినడం మరిచిపోకండి..!



చలికాలంలో సహజంగానే అందరూ శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అందులో భాగంగానే శరీరంలో వేడిని పుట్టించే ఆహారాలను తీసుకుంటుంటారు. దీంతోపాటు ఉన్ని దుస్తులను కూడా ధరిస్తుంటారుచలికాలంలో సహజంగానే అందరూ శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అందులో భాగంగానే శరీరంలో వేడిని పుట్టించే ఆహారాలను తీసుకుంటుంటారు. దీంతోపాటు ఉన్ని దుస్తులను కూడా ధరిస్తుంటారు. అయితే కొన్ని రకాల ఆహారాలను మాత్రం చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. ఇవి శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాదు, మనకు ఈ సీజన్‌లో అవసరం అయిన పోషణను అందిస్తాయి. ఇమ్యూనిటీని పెంచుతాయి. ఇక చలికాలంలో తినాల్సిన అతి ముఖ్యమైన ఆహారాల్లో పల్లీలు కూడా ఒకటి. పల్లీలు అంటే చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. కానీ వీటిని ఈ సీజన్‌లో తినడం వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. పల్లీలను చలికాలంలో తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది.

### బద్ధకం..

చాలా మంది చలికాలంలో బద్దకంగా ఉంటారు. పనిచేయాలంటే ఉత్సాహం ఉండదు. అలాంటప్పుడు కాసిన్ని పల్లీలను తినాలి. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో పల్లీలను ఉడకబెట్టి తింటే రోజంతటికీ కావల్సిన శక్తి, పోషకాలు లభిస్తాయి. దీంతో రోజంతా ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి ఉండవు. కనుక పల్లీలను చలికాలం తింటే బద్ధకాన్ని పోగొట్టుకోవచ్చు. పల్లీలను తినడం వల్ల మనకు విటమిన్ ఇ లభిస్తుంది. ఇది మన శరరీంలో ఇమ్యూనిటీని పెంచుతుంది. చలికాలంలో మనకు సహజంగానే దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కానీ పల్లీలను రోజూ గుప్పెడు తింటే ఈ సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి సైతం పల్లీలు ఎంతో మేలు చేస్తాయి.

### చర్మ సంరక్షణకు..

చలికాలంలో మన చర్మం పగులుతుంది. కానీ పల్లీలను తింటుంటే చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. చర్మం పగలకుండా నిరోధించవచ్చు. పల్లీలలో ఉండే విటమిన్ ఇ చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది చలికాలంలో చర్మాన్ని తేమగా ఉంచుతుంది. దీంతో చర్మం మృదువుగా మారి పగలకుండా ఉంటుంది. చర్మానికి రక్షణ లభిస్తుంది. చర్మంలో సహజసిద్ధమైన కాంతి పెరుగుతుంది. పల్లీలలో మన శరీరానికి ఎంతో అవసరం అయిన మెగ్నిషియం, ఫాస్ఫరస్, జింక్ ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు పల్లీలను తింటుంటే త్వరగా కోలుకోవచ్చు.

### నిద్రలేమి..

పల్లీలను తినడం వల్ల మన శరీరంలో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ రిలీజ్ అవుతుంది. ఇది మన మూడ్‌ను మారుస్తుంది. దీంతో మనం ఉత్సాహంగా ఉంటాం. చురుగ్గా పనిచేస్తాం. చలికాలంలో వచ్చే బద్ధకం పోతుంది. అలాగే మూడ్ మారి మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీని వల్ల రాత్రి పూట చక్కగా నిద్రపడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు.

### శరీరం వెచ్చగా..

పల్లీలను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. అందువల్ల పల్లీలను మనం ఈ సీజన్‌లో తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది. శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. పల్లీలను తింటే రక్తంలోని షుగర్ స్థాయిలు కూడా తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేసే విషయం. ఇలా పల్లీలను చలికాలంలో తినడం వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చు. కనుక వీటిని ఈ సీజన్‌లో తినడం మరిచిపోకండి.

## డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు..

9న హాల్‌టికెట్లు విడుదల గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అప్డేట్ ఇచ్చింది. ఇప్పటికే పరీక్ష తేదీలను ప్రకటించిన టీజీపీఎస్సీ.. వచ్చే నెల 9న హాల్‌టికెట్లను విడుదల చేయనుంది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు.. 9న హాల్‌టికెట్లు విడుదలహైదరాబాద్: గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అప్డేట్ ఇచ్చింది. ఇప్పటికే పరీక్ష తేదీలను ప్రకటించిన టీజీపీఎస్సీ.. వచ్చే నెల 9న హాల్‌టికెట్లను విడుదల చేయనుంది. డిసెంబర్ 9 నుంచి పరీక్ష జరిగే రోజు వరకు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. 15, 16 తేదీల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 783 గ్రూప్- 2 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 7, 8 తేదీల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉంది.అయితే.. డీఎస్సీ, గ్రూప్-2 మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో పరీక్షలను వాయిదా పడ్డాయి.వేయాలని నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గ్రూప్-2 పరీక్షను వాయిదా వేసి డీఎస్సీని మాత్రం వాయిదా వేయలేదు. యథాతథంగా నిర్వహించారు. ఎంపికైనవారికి నియామకపత్రాలు కూడా అందించారు. ఇక గ్రూప్-2 ఉద్యోగాలకు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

### పరీక్షలు..


డిసెంబర్ 15- ఉదయం 10 నుంచి 12:30 వరకు పేపర్-1
డిసెంబర్ 15- మధ్యాహ్నం 3 నుంచి 5:30 వరకు పేపర్-2
డిసెంబర్ 16- ఉదయం 10 నుంచి 12:30 వరకు పేపర్-3
డిసెంబర్ 16- మధ్యాహ్నం 3 నుంచి 5:30 వరకు పేపర్-4

# అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి
## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, :** గౌతమ్ అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్ట బయలు చేశారని.. వెంటనే అతన్ని అరెస్ట్ చేయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. తాజాగా ఆయన గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అదానీ పై వచ్చినటువంటి అవినీతి ఆరోపణలపై విచారన జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. అదానీ దాదాపు రూ.2వేల కోట్ల మేర లంచాలు పంచారు. ఆయన అవినీతిపై రాహుల్ గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవ్వరూ స్పందించలేదు. అర్హత లేకపోయినా అదానికీ రూ.వేల కోట్లు రుణాలు ఇచ్చారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు దక్కించుకొని అవినీతి సామ్రాజ్యం స్థాపించారు. 2014 తరువాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశాం. రూ.100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి సీఎంలను జైలులో వేశారు. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీపై చర్యలు ఏవి అని ప్రశ్నించారు మహేష్ కుమార్ గౌడ్.

## ఐదోసారి ముఖ్యమంత్రిగా వస్తా.. చంద్రబాబు కీలక వ్యాఖ్యలు




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు దాదాపు 10 రోజుల నుంచి జరుగుతున్న విషయం తెలిసిందే. ఇవాళ చివరి రోజు సీఎం చంద్రబాబు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు మంచి చేస్తే మళ్లీ మళ్లీ గెలిపిస్తారని పేర్కొన్నారు. ఐదోసారి ముఖ్యమంత్రిగా వస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం చంద్రబాబు 4.0ను చూస్తున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రజలు కూడా ఇందుకు సహకరించాలన్నారు. కొన్ని రాష్ట్రాల్లో 30 ఏళ్లుగా ఒకే పార్టీ పాలిస్తోంది. ఇక్కడ కూడా అదే రకమైన పాలన ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. డిసెంబర్ లో అమరావతి పనులను ప్రారంభించి మూడేళ్లలో రాజధానికి ఓ రూపం తీసుకొస్తామని తెలిపారు సీఎం చంద్రబాబు. ముఖ్యంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆలిండియా ఆఫీసర్ల క్వార్టర్స్, గ్రూప్-డి, గ్రూప్ -బి 9 నెలల్లో గెజిటెడ్ ఆఫీసర్ల క్వార్టర్లు, ఎన్జీవో, ఆలిండియా సర్వీసెస్ భవనాలు పూర్తి అవుతాయని వెల్లడించారు. డిసెంబర్ నుంచి గేర్ మారుస్తానని.. మీరు నాతో పని చేయాలన్నారు. అమరావతి ఇప్పటివరకు పూర్తయితే.. సంవత్సరానికి రూ.10వేల నుంచి రూ.15వేల కోట్లు వచ్చేవి అన్నారు చంద్రబాబు.

## పంటల బోనస్ బోగస్ గా మారింది..



పంటల బోనస్ బోగస్ గా మారిందని మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన ఖమ్మం జిల్లాలో రైతులతో కలిసి పర్యటించి మీడియాతో మాట్లాడారు. పత్తి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఎన్నికలకు ముందు అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పారు. ఇప్పుడు దేనికి బోనస్ ఇవ్వడం లేదు. కరోనా కష్టకాలంలో కూడా జీతాలు బంద్ చేసిండు.. రైతులకు మాత్రం రైతుబంధు ఇచ్చి చూపించిండు కేసీఆర్. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తానన్నాడు అన్ని ఎగ్గొట్టాడు. అడిగితే దబాయిస్తున్నాడు. ఇగురం లేని వ్యవసాయం చేస్తే.. వడ్లు వానలో, గడ్డి గాలిలో కొట్టుకుపోయినట్టు రేవంత్ రెడ్డి పాలన ఉంది. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేత రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మాట అంటే కేసు పెడతడంటా.. పెట్టుకో నేను అంటూనే ఉంటాను. మూసీ మురికి కంపు కంటే రేవంత్ రెడ్డి కంపు ఎక్కువైపోయింది. అదానీ గురించి ఢిల్లీ కాంగ్రెస్ ఒకటి, గల్లీ కాంగ్రెస్ ఒకటి అన్నారు. అదానీ దగ్గర రూ.100 కోట్లు తెచ్చిండు.. రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహుల్ గాంధే చెప్పాలి. రాహుల్ గాంధీతో అంతర్గత ఒప్పందాలు చేసుకున్నాడు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో అదానీని అడుగుపెట్టనిచ్చిండా..? అదానీ అంటే క్లారిటీ ఉంది కాబట్టి తెలంగాణకు దూరం పెట్టిండు. అదానీ ఎవరెవరికీ లంచాలు ఇచ్చిన వారందరినీ అరెస్ట్ చేయాలంటున్నారు.

## తొలి ఏడాదిలోనే అర లక్ష ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ..
### జాబ్ క్యాలెండర్ విడుదల!



**హైదరాబాద్, :** తొలి ఏడాదిలోనే అర లక్ష ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశామని..ఏడాది పొడవునా జాబ్ మేళా నిర్వహించినట్లు రేవంత్ సర్కార్ పేర్కొంది. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం దేశంలోనే వినూత్నంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ప్రకటన చేసింది. ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగింది. తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీ లేక విసిగి వేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది.అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్ లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్ లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్ ను ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10006 మంది ఉద్యోగాల్లో చేరారు.

## ప్రభుత్వంలో నా స్థానం 11.. మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, :** రాష్ట్ర ప్రభుత్వంలో తన స్థానం 11 అని రెవెన్యూ, గృహ, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గురువారం సెక్రటేరియట్‌లో నిర్వహించిన మీడియా చిట్‌చాట్‌లో ఆయన అనేక ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ తర్వాత స్థానంలో ఎవరు ఉన్నారని ఎదురైన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. నా స్థానం 11 అని వివరించారు. రెండో స్థానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావొస్తున్న సందర్భంగా డిసెంబర్ 7లోపు మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందని పొంగులేటి వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే పలు కీలక బిల్లులను ఆమోదించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. కొత్త ఆర్వోఆర్ బిల్లుకు ఆమోదం తెలిపి చట్టం చేస్తామన్నారు. డిసెంబరు నుంచే కొత్త ఆర్వోఆర్ చట్టం అమల్లోకి వస్తుందని స్పష్టంచేశారు.ఇటీవల సీఎంతో జరిగిన సమావేశంలో ఆర్వోఆర్ ముసాయిదాపై స్వల్ప చర్చ జరిగిందని మంత్రి క్లారిటీ ఇచ్చారు.

# రూఫ్‌టాప్ సౌరభం!

### పీఎం సూర్య ఘర్ యోజన ఎఫెక్ట్...
### ఆరు నెలల్లో 4 లక్షల సోలార్ కనెక్షన్లు జత
### 1.8 గిగావాట్ల సామర్థ్యం ప్లస్...
### ఆకట్టుకుంటున్న భారీ సబ్సిడీ, రుణ సదుపాయం
### 2027 నాటికి 30 గిగావాట్ల గృహ సౌర విద్యుత్ లక్ష్యం



పర్యావరణానుకూల 'గ్రీన్' పాలసీల పుణ్యమా అని దేశంలో సౌర విద్యుత్ రంగం వెలుగులు విరజిమ్ముతోంది. గృహాల్లో రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్లు భారీగా ఎగబాకుతున్నాయి. ముఖ్యంగా కేంద్రం అమల్లోకి తెచ్చిన పీఎం సూర్య ఘర్ ముఫ్తీ బిజ్లీ యోజన ప్రభావంతో ఈ విభాగంలో సౌర విద్యుత్ సామర్థ్యం ఆరు నెలల్లోనే రెట్టింపు కావడం విశేషం! పర్యావరణానుకూల 'గ్రీన్' పాలసీల పుణ్యమా అని దేశంలో సౌర విద్యుత్ రంగం వెలుగులు విరజిమ్ముతోంది. గృహాల్లో రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్లు భారీగా ఎగబాకుతున్నాయి. ముఖ్యంగా కేంద్రం అమల్లోకి తెచ్చిన పీఎం సూర్య ఘర్ ముఫ్తీ బిజ్లీ యోజన ప్రభావంతో ఈ విభాగంలో సౌర విద్యుత్ సామర్థ్యం ఆరు నెలల్లోనే రెట్టింపు కావడం విశేషం! సోలార్ పవర్ 'టాప్'లేపుతోంది! నివాసాల్లో సౌర విద్యుత్ వాడకం జోరందుకుంది. మోదీ సర్కారు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రతిష్టాత్మక ఫ్లాగ్‌షిప్ పథకం పీఎం సూర్య ఘర్ యోజనను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి దేశంలో దాదాపు 4 లక్షలకు పైగా గృహ సోలార్ కనెక్షన్లు కొత్తగా జతయ్యాయి. వీటి మొత్తం స్థాపిత సామర్థ్యం (ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ) 1.8 గిగావాట్లు (జీడబ్ల్యూ)గా అంచనా. ఈ ఏడాది మార్చి నాటికి నివాస రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యం 3.2 జీడబ్ల్యూగా నమోదైంది. అంటే, దీంతో పోలిస్తే గడిచిన ఆరు నెలల కాలంలో 50 శాతం పైగా సామర్థ్యం ఎగబాకినట్లు పరిశ్రమ వర్గాల తాజా గణాంకాల్లో వెల్లడైంది. ఇదంతా పీఎం సూర్య ఘర్ స్కీమ్ చలవేనని పరిశీలకులు చెబుతున్నారు. మొత్తంమీద చూస్తే, దేశంలో రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ సామర్థ్యం 2024 మార్చి నాటికి 11.9 జీడబ్ల్యూగా ఉంది. ఇందులో అత్యధికంగా సుమారు 60 శాతం వాటా వాణిజ్య, పారిశ్రామిక విభాగాలదే!

### సబ్సిడీ పెంపు.. తక్కువ వడ్డీకే రుణం..

ఇంటి డాబాలపై సౌర విద్యుత్ సిస్టమ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వ తోడ్పాటు ఎప్పటి నుంచో ఉంది. ఖర్చు తడిసిమోపెడవుతుండటంతో ప్రజల నుండి పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. అయితే, గ్రీన్ ఎనర్జీ పాలసీపై గట్టిగా దృష్టిపెట్టిన కేంద్ర ప్రభుత్వం గృహాల్లో సోలార్ వెలుగులు పెంచేందుకు పీఎం సూర్య ఘర్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. ప్రధానంగా అధిక వ్యయ సమస్యకు చెక్ పెట్టేందుకు సోలార్ మాడ్యూల్స్‌పై సబ్సిడీని 40% నుంచి 60%కి పెంచింది. 7% వడ్డీకే రుణ సదుపాయం కూడా కల్పిస్తోంది. దీంతో రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసుకునే వారి సంఖ్య గత కొన్ని నెలలుగా భారీగా పెరిగినట్లు జేఎంకే రీసెర్చ్, ఎనలిటిక్స్ తాజా నివేదికలో వెల్లడైంది. కాగా, ఈ జోరు ఇలాగే కొనసాగితే నివాస సౌర విద్యుత్ సామర్థ్య విస్తరణలో ఈ స్కీమ్ గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందనేది నిపుణుల మాట!

### ఏటా 8-10 గిగావాట్లు..

దేశంలో సౌర విద్యుత్ వినియోగాన్ని భారీగా పెంచడంలో భాగంగా 2027 నాటికి నివాస గృహాల రూఫ్‌టాప్ సోలార్ స్థాపిత సామర్థ్యాన్ని 30 గిగావాట్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీన్ని సాధించాలంటే ఏటా 8-10 జీడబ్ల్యూ వార్షిక సామర్థ్యం గల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లు జతకావాల్సి ఉంటుంది. 'మిగులు విద్యుత్‌ను తిరిగి విక్రయించడంతో సహా డిస్కమ్‌ల నుంచి అనుమతులను పొందడం విషయంలో ప్రభుత్వం నిబంధనలను సడలిస్తోంది. రుణ సదుపాయంతో పాటు ప్రజల్లో సౌర విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటుపై అవగాహన పెంచేలా చర్యలు చేపడుతుండటంతో ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతోంది' అని ఇక్రా వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ వి. పేర్కొన్నారు. ఈ స్కీమ్ ద్వారా సబ్సిడీ మొత్తాన్ని భారీగా పెంచడం, సోలార్ మాడ్యూల్స్‌పై వ్యయాలను తగ్గించడం, వినియోగదారుల్లో ఈ టెక్నాలజీ పట్ల అవగాహన పెంపొందించడం వంటి అంశాల నేపథ్యంలో రెసిడెన్షియల్ రూఫ్‌టాప్ సోలార్ మార్కెట్ వృద్ధికి పుష్కలమైన అవకాశాలున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. 'రాష్ట్ర నియంత్రణ సంస్థలు ఈ స్కీమ్ అమలుకు దన్నుగా నిలుస్తున్నాయి. గృహ సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకునే కస్టమర్లకు నెట్ మీటరింగ్‌ను అందిస్తున్నాయి. దీనికి తోడు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం వీటి ఏర్పాటుకు రుణాలిచ్చే సంస్థలు అరకొరగానే ఉండేవి. ఇప్పుడు 25కు పైగా ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులతో పాటు ఎన్‌బీఎఫ్‌సీలు, ఫిన్‌టెక్ కంపెనీలు రుణాలిస్తున్నాయి. దీంతో నివాసపరమైన రూఫ్‌టాప్ సోలార్ మార్కెట్ పుంజుకుంటోంది' అని విక్రమ్ చెప్పారు.

### సవాళ్లున్నాయ్...

గృహాల్లో సోలార్ వినియోగాన్ని పెంచే లక్ష్యంతో మోదీ సర్కారు 2027 నాటికి కోటి ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసేందుకు ఏకంగా రూ.75,021 కోట్ల మొత్తాన్ని (ప్రభుత్వ వ్యయం) కేటాయించింది కూడా. భారత్ నిర్దేశించుకున్న పునరుత్పాదక ఇంధన లక్ష్యాలు, 2070 నాటికి కర్బన ఉద్గార రహిత (నెట్ జీరో) దేశంగా అవతరించాలన్న సంకల్పానికి సూర్య ఘర్ పథకం చేదోడుగా నిలుస్తుందని నిపుణులు విశ్లేస్తున్నారు. అయితే, ఇందుకు చాలా సవాళు పొంచి ఉన్నాయని... ముఖ్యంగా దేశీయంగా నివాస రంగానికి దేశీయ సోలార్ మాడ్యూల్స్ లభ్యతను పెంచాల్సి ఉందంటున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా దేశంలో ఫొటోవోల్టాయిక్ సెల్, మాడ్యూల్ తయారీ సామర్థ్యం, డిమాండ్ మధ్య భారీ అంతరం ఉందని, ఈ మేరకు ప్లాంట్ల సామర్థ్యం భారీగా పెరగాల్సి ఉందనేది వారి అభిప్రాయం. చిన్న, మధ్య తరహా గృహ విద్యుత్ వినియోగదారులు ఈ స్కీమ్‌ను ఉపయోగించుకునేలా మరింత ప్రోత్సహించాలని కూడా నిపుణుల సూచిస్తున్నారు.

# ఎఐతో మత్స్యరంగానికి లాభమా?



భారత దేశంలో తరతరాలుగా కోట్లాది మందికి ఉపాధిని అందించడంతో పాటుగా ఆరోగ్యకరమైన పౌష్టిక మాంసాహారాన్ని అందిస్తున్న మత్స్యరంగం మీద కృత్రిమ మేధస్సు సునామీలా విరుచుకుపడబోతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నవంబర్ 8వ తేదీన కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ నగరంలో కేంద్ర సముద్ర జలవనరుల మత్స్యపరిశోధనా కేంద్రం (సిఎంఎఫ్ఆర్ఐ)లో నిర్వహించిన మత్స్యకారుల చైతన్య సదస్సు సందర్భంగా కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ కృత్రిమ మేధస్సు ఆధారిత ఉపరితల డ్రైన్ యంత్ర పరికరాన్ని ప్రదర్శించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వాస్తవానికి 2024 సంవత్సర ఆరంభంలోనే జనవరి 5వ తేదీన ఇదే ప్రాంగణంలో 'నీతిఆయోగ్' జాతీయ ఉపాధ్యక్షులు సుమన్ భేరీ సమక్షంలో జరిగిన సమాలోచన సందర్భంలోనే మత్స్యరంగం అభివృద్ధికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం (కృత్రిమ మేధస్సు) సహాయంతో ఉపరితల డ్రోన్లు, రోబోటిక్ యంత్ర పరికరాలు, జలాంతర్గాముల్లాంటి' అండర్ వాటర్ డ్రోన్ల'ను ఉపయోగించుకుని దేశంలోని ఆక్వాకల్చర్, మత్స్యరంగాలలో సాధించగలిగే పురోభివృద్ధిపై మేధోమథనం జరిగింది. తొలిదశలో ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని (ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధస్సు ఎఐ) సముద్ర తీరప్రాంతాలను కలిగి ఉన్న రాష్ట్రాలలో మాత్రమే వినియోగించాలని నిర్దేశించుకున్నట్లు బహిరంగ పరుస్తున్నప్పటికీ, తదనంతర విస్తరణలో భాగంగా చేపల ఉత్పత్తితో ముడిపడి ఉన్న అన్ని ప్రక్రియలలోనూ, దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ ఉపయోగించవలసిన తప్పనిసరి పరిస్థితులు నెలకొంటాయని ఈ రంగం మీద పరిశోధనలు నిర్వహిస్తున్న మత్స్యరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొచ్చిన్‌లో కృత్రిమ మేధస్సు (ఎఐ) ఆధారిత క్రేన్ల పని తీరును ప్రదర్శించిన సందర్భంగా కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి ప్రస్తావించిన అంశాల సారాంశం ప్రకారం, సముద్రంలో మత్స్యకారులు పట్టిన చేపలను సునాయాసంగా ఒడ్డుకు చేర్చడానికి, చేపలవేటకు వెళ్లిన జాలర్లకు సంబంధించిన మర పడవలకు రక్షక కవచంగా వినియోగించడానికి, నడిసముద్రం లో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు ప్రమాదంలో చిక్కుకున్న సందర్భాలలో వారిని సురక్షితంగా ఒడ్డుకు చేరవేసేందుకు, సముద్రంలో చట్ట వ్యతిరేకంగా నిర్వహించే చేపల వేటను నిలువరించేందుకు, సముద్రంలోని చేపల ఆరోగ్యాలను సంరక్షించేందుకు అనుగుణంగా ఈ డ్రోన్లను వినియోగిస్తారు. ఫలితంగా సముద్రంలో చేపలుపట్టే మత్స్యకారులకు ఈ డ్రోన్లు అన్ని రకాలుగా సహాయకారిగానూ, రక్షక కవచంగానూ, శ్రమను తగ్గించే విధంగానూ, సముద్రంలో పట్టిన చేపల నాణ్యతను కాపాడే విధంగానూ, సకాలంలో సముద్రం నుండి చేపలను మార్కెట్‌కు చేర వేసేందుకుగానూ ఉపయోగపడతాయి. అంతేకాకుండా, సముద్ర గర్భంలో వినియోగించే అండర్ వాటర్ డ్రోన్ల సహకారంతో చేప పిల్లల ఆరోగ్య, ఆహార సమస్యలపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేయడంతోపాటుగా అందుకు సంబంధించిన తరుణోపాయాలను కూడా అమలుపరుస్తారు. ఈ పనుల పర్యవసానంగా నానాటికీ తగ్గుముఖం పడుతున్న సముద్రచేపల ఉత్పత్తులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడంవల్ల మత్స్యకారుల ఆదాయ వనరుల్లో గణనీయమైన వృద్ధిరేటును సాధించేందుకు అవకాశాలు మెరుగుపడతాయి. ఇక కృత్రిమ మేధస్సు అనుసంధానంతో నిర్వహించే రోబోటిక్ యంత్రాలు సముద్రంలో కేజ్ కల్చర్ లాంటి ఆధునిక చేపల పెంపకానికి సంబంధించిన అనేక క్లిష్టమైన విధులను ఎంతో సమర్ధవంతంగానూ, సులభంగానూ నిర్వహిస్తాయి. సముద్రంలో ఆధునిక పరిజ్ఞానంతో నిర్వహించే కేజ్ కల్చర్‌ను మానవ రహిత డ్రోన్ పరికరాలు, రోబోటిక్ యంత్రాలు, అండర్ వాటర్ డ్రోన్ల సహకారంతో రిమోట్ కంట్రోల్ ఆపరేషన్ల పద్ధతిలో సముద్రతీరం నుండి నిర్వహిస్తారు. మొత్తంగా మత్స్యకారుల ప్రమేయం లేకుండానే సముద్రంలో కృత్రిమ పద్ధతులలో, కృత్రిమ మేధస్సు వినియోగంతో చేపల పెంపకానికి సంబంధించిన ప్రక్రియలన్నింటినీ నిర్వహించగలుగుతారు. మత్స్యకారులకు సహాయకారిగా ప్రారంభమయ్యే కృత్రిమ మేధస్సు అంతిమంగా మత్స్యరంగాన్ని తన గుప్పిట్లోకి బిగించుకుంటుంది. కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా సముద్ర జలవనరుల చేపల పెంపకానికి సంబంధించిన కార్యకలాపాలకు మాత్రమే పరిమితం చేయనున్నట్లుగా ఉన్నతాధికార వర్గాలు నమ్మబలుకుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని మత్స్యశాఖ రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించడానికి ఉపరితల జలవనరులకు సంబంధించిన మత్స్య రంగాలకు కూడా ఈ అత్యాధునిక ఆవిష్కరణలు పరోక్ష పద్ధతుల్లో చొరబడటం ఖాయంగా కనిపిస్తున్నది. దేశవ్యాప్తంగా విస్తరించుకుని, సాంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధికి జీవనాడిగా ఉపయోగపడుతున్న చెరువులు, కుంటలు, వాగులు, వంకలు లాంటి చిన్న నీటి వనరులలో ఎఐ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు అవకాశాలు పెద్దగా లేకపోయినప్పటికీ పెద్దపెద్ద చెరువులు, భారీజలాశయాలు, ప్రాజెక్టులకు సంబందించిన బ్యాక్ వాటర్స్‌లలోను, నీటిపారుదల ప్రాజెక్టులులాంటి నీటి వనరులలో చేపట్టి చేపల పెంపకానికి సంబంధించిన కార్యకలాపాలలో అనివార్యంగా కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక ఉపకరణాలు, అత్యాధునిక యంత్రాలు వినియోగంలోకి తీసుకురావడం అనివార్యంగా కనిపిస్తున్నది. ముఖ్యంగా మన దేశం నుండి ఇతర దేశాలకు చేపలను, చేపల ఆహారాన్ని ఎగుమతులను భారీ ఎత్తున పెంపొందించడం ద్వారా సమీప భవిష్యత్తులో లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రప్రభుత్వం సముద్ర జలాల నుండి ఉత్పత్తి చేసి ఆక్వా ఉత్పత్తులతో పాటుగా, ఉపరితల జలవనరుల నుండి చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవాలని ఆలోచిస్తున్నది. ప్రధాన మంత్రి పెంట చేపట్టి అమలుపరుస్తున్న పిఎంఎంఎస్‌వై, పిఎంఎంకెఎస్ఎస్‌పై ద్వారా అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన అంతర్గత లక్ష్యాలు కూడా ఇందుకు అనుకూలంగానే ఉన్నాయి. ఉపరితల జలవనరుల నీటి విస్తీర్ణంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తున్న తెలంగాణ లాంటి కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలోని రిజర్వాయర్లు, నీటిపారుదల ప్రాజెక్టులలో అత్యాధునిక పద్ధతులను అమలు పరచడం ద్వారా చేపల ఉత్పత్తిని భారీ యెత్తున పెంచేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. ప్రతి హెక్టారుకు కనీసం మూడు నుండి ఐదు టన్నుల చేపలను పెంచేందుకు అవకాశాలున్నప్పటికీ, తెలంగాణలో మాత్రం హెక్టారుకు టన్ను చేపలను కూడా ఉత్పత్తి చేయలేకపోతున్నారని, ఇందుకు ఇక్కడి సాంప్రదాయ మత్స్యకారుల్లో వృత్తి నైపుణ్యం లేకపోవడమే ప్రధాన కారణంగా ఈ -రంగానికి సంబంధించిన నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వాతావరణ నిధి, ఉక్రెయిన్‌పై కుదరని రాజీ



### పలు దేశాల నేతలతో మోడీ ద్వైపాక్షిక భేటీలు

రియో డీ జెనీరో: ఇక్కడ జరుగుతున్న జీ 20 సదస్సు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇటలీ, ఇండోనేషియా, నార్వే, పోర్చుగల్, ఈజిప్ట్, దక్షిణ కొరియా సహా పలు దేశాల నేతలతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలు, మార్గాలపై చర్చించారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపినాథ్, యురోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లతో కూడా మోడీ భేటీ అయ్యారు. నైజీరియాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని ఆదివారం ఇక్కడకు వచ్చిన మోడీ సోమవారం ఇటలీ ప్రధాని మెలోనితో సమావేశమై రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో ఇరు దేశాల మధ్య బంధాన్ని పటిష్టపరుచుకునేందుకు గల మార్గాలపై చర్చించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు కూడా పెట్టారు. ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాల కోసం కూడా ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని మెలోని ఆకాంక్షించారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబౌ సుబియాంటో, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌లతో కూడా మోడీ సమావేశమయ్యారు. రోదసీ, ఇంధన రంగాల్లో కలిసి పని చేయడంపై మాక్రాన్‌తో చర్చించారు. భారత్-ఇండోనేషియా దౌత్య సంబంధాలకు 75ఏళ్ళు పూర్తయిన నేపథ్యంలో ఈ సంబంధాలను మరింత పటిష్టపరుచుకునేందుకు కృషి చేయాలని ఇరువురు నేతలు అభిలషించారు.

వాతావరణం, ఉక్రెయిన్‌పై రాని ఏకాభిప్రాయం

రియో సదస్సులో వాతావరణ మార్పులపై జరిగిన చర్చల్లో జీ 20 నేతలు ఏకాభిప్రాయానికి రావడంలో విఫలమయ్యారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలోకూడా ఈ విభేదాలు తీవ్రంగా ప్రస్ఫుటమయ్యాయి. అజర్‌బైజాన్ రాజధాని బాకూలో జరుగుతున్న కాప్ 29 చర్చల్లో ప్రతిష్టంభన నెలకొందని, దాన్ని పరిష్కరించేందుకు చొరవలు తీసుకోవాల్సిందిగా ఐక్యరాజ్య సమితి సంపన్న దేశాల నేతలకు విజ్ఞప్తి చేసింది. జి 20 సదస్సుకు ముందుగానే యుఎన్ క్లైమేట్ చీఫ్ ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. అయినా ఫలితం లేకపోయింది. ఎవరు చెల్లించాలనే విషయమై జి 20 సభ్యులు చీలిపోయారు. ఎలాంటి హామీలివ్వడానికి తిరస్కరించారు. అన్ని మార్గాలు, వనరుల నుండి లక్షలాది డాలర్లు రావాల్సిన అవసరం వుందని మాత్రమే చెప్పారు.

గాజా, లెబనాన్‌ల్లో సమగ్ర కాల్పుల విరమణలు జరగాలని జీ 20 పిలుపిచ్చింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. అధిక సంపన్నులు, శతకోటీశ్వరులపై సమర్ధవంతమైన రీతిలో పన్నులు విధించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ కల్పించేందుకు పరస్పరం సహకరించుకోవాలని నేతలు ప్రతిన చేశారు. పన్ను అధికారుల నుండి తప్పించుకోకుండా నివారించేలా యంత్రాంగాలను కూడా రూపొందించాలని పేర్కొన్నారు.

యుద్ధాలతో పేద దేశాల ఇబ్బందులు : మోడీ

అంతర్జాతీయంగా సాగుతున్న ఘర్షణలు, యుద్ధాల కారణంగా ఆహారం, ఇంధనం, ఎరువుల సంక్షోభాలతో ప్రపంచంలోని పేద దేశాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. జీ20 సదస్సులో భాగంగా తొలి రోజున 'ఆకలి, దారిద్ర్యంపై పోరాటం'పై జరిగిన సమావేశంలో మోడీ ప్రసంగిస్తూ పేద దేశాల ఆందోళనలు, ప్రాధాన్యతల పరిష్కారానికి జీ 20 కచ్చితంగా పెద్ద పీట వేయాలని కోరారు. అప్పుడు మాత్రమే మన చర్చలు విజయవంతమవుతాయని అన్నారు. ఈ దిశగా చేపట్టే చొరవలకు భారత్ పూర్తి తోడ్పాటునందిస్తుందని చెప్పారు. ఆఫ్రికా, ఇతర ప్రాంతాల్లో ఆహార భద్రత కోసం భారత్ తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా మోడీ వివరించారు. ఆహార భద్రతే కాకుండా పోషకాహారంపై కూడా దృష్టి పెట్టామన్నారు. వివిధ దేశాలకు ఆహార ధాన్యాలు పంపుతున్నామన్నారు. మహిళల నేతృత్వంలో అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్లు చెప్పారు. ప్రజానుకూల నిర్ణయాలతో ముందుకు వెళుతున్న బ్రెజిల్ అధ్యక్షుడిని అభినందించారు. అంతకుముందు సదస్సును ప్రారంభిస్తూ బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా ప్రసంగించారు.

చైనా, భారత విదేశాంగ మంత్రులు భేటీ

జి 20 సదస్సులో భాగంగా చైనా, భారత విదేశాంగ మంత్రులు భేటీ అయ్యారు. కేంద్రమంత్రి జైశంకర్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి తో సమావేశమయ్యారు. అనంతరం జైశంకర్ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జి 20 సదస్సులో భాగంగా చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో సమావేశమై పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. భారత్, చైనా సరిహద్దు ప్రాంతాల్లో బలగాల చేసుకుందఉపసంహరణ విషయంలో పురోగతి చోటు ని పేర్కొన్నారు. ఇతర ప్రపంచ దేశాల పరిస్థితులపై కూడా చర్చలు జరిపామని జైశంకర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

# చీరలో మెరిసిపోతున్న జాన్వీ.. వ్వాటే లుక్!



బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ తన తాజా ఫోటోషూట్ లో మరోసారి ఫాలోవర్స్ మనసు దోచేసింది. కాస్తా కాంతితో కూడిన మిళితమైన చీరలో కనువిందు చేస్తోంది. "కెసాటా తినాలని అనిపించింది, కానీ దాన్ని ధరించాను" అంటూ చమత్కారమైన క్యాప్షన్ తో ఈ ఫోటోలను ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ పోస్ట్ చూసిన అభిమానులు, నెటిజన్లు ఆమెపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. చీరలో ఆమె అందం, ఆకర్షణ, అలాంటి చక్కటి ఫోటోలకు అదనపు మెరుగులు అంటిస్తోంది. జాన్వీ కపూర్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె ప్రముఖ బాలీవుడ్ నటి శ్రీదేవి కూతురుగా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమా "ధడక్" ద్వారా ప్రేక్షకులకు ముందుకు వచ్చిన జాన్వీ, తన ఫస్ట్ మూవీలోనే నటిగా తన సత్తాను నిరూపించుకుంది. రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె తన సహజమైన అభినయం, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంతో మంచి మార్కులు సాధించిన జాన్వీ, కమర్షియల్ గా బాక్సాఫీస్ వద్ద అనుకున్నంతగా సక్సెస్ అయితే చూడలేదు. ఇక తదుపరి ప్రాజెక్టుల్లో కూడా తన ప్రతిభను ప్రదర్శించేందుకు ముందుకు వచ్చింది. జాన్వీ "గుంజన్ సక్సేనా: ది కార్గిల్ గర్ల్" చిత్రంలో చేసిన పాత్ర ఆమెకు మంచి పేరు తెచ్చింది. భారత వైమానిక దళంలో పనిచేసిన తొలి మహిళా పైలెట్ గుంజన్ సక్సేనా జీవితకథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో జాన్వీ తన భిన్నమైన నటనతో ఆకట్టుకుంది. ఈ పాత్ర ఆమె కెరీర్ లో టర్నింగ్ పాయింట్ గా నిలిచింది. తదుపరి చిత్రాలు "రూహి," "గుడ్ లక్ జెర్రీ" వంటి చిత్రాల్లో నటిస్తూ విభిన్న పాత్రలు చేపడుతోంది. రీసెంట్ గా వచ్చిన దేవర సినిమాతో అమ్మడు ఫైనల్ గా పాన్ ఇండియా సక్సెస్ చూసింది. ప్రస్తుతం రామ్ చరణ్ 16వ సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. జాన్వీ కేవలం సినిమాల్లోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉండి తన ప్రత్యేకతను చాటుతోంది. ఇన్స్టాగ్రామ్ లో తన స్టైలిష్ ఫోటోషూట్‌లు, ట్రెండీ అవుట్‌ఫిట్‌లు, గ్లామరస్ లుక్స్ తో ఎల్లప్పుడూ ఫ్యాషన్ అభిమానులను ఆకర్షిస్తూ ఉంటోంది. ప్రతీ ఫోటోషూట్ లో ఆమె కొత్తగా కనిపిస్తూ అభిమానులను అలరిస్తోంది.





# రకుల్ దీపావళి స్పెషల్ ట్రీట్

టాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోల్లో దాదాపు అందరితో నటించిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తక్కువ సమయంలో ఎక్కువ మంది స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఘనత కచ్చితంగా రకుల్ ప్రీత్ సింగ్ కి దక్కుతుంది అనడంలో సందేహం లేదు. కెరీర్ ఆరంభంలో ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆ తర్వాత సూపర్ స్టార్ సినిమాలోనూ నటించేనంత బిజీగా సినిమాల్లో నటించింది. రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్‌లో చాలా తక్కువ సమయంలోనే ఫేడ్ ఔట్ అయింది. రకుల్ అందం విషయంలో ఏమాత్రం తగ్గలేదు కానీ టాలీవుడ్‌లో ఆమెకు ఆఫర్లు పూర్తిగా డ్రాప్ అవ్వడం విచారకరం. తెలుగు సినిమాల్లో ఆఫర్లు తగ్గుతున్న సమయంలోనూ కోలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో ప్రయత్నాలు చేసింది. కోలీవుడ్ ప్రేక్షకులు, ఫిల్మ్ మేకర్స్ ఈమెను పట్టించుకోలేదు. కానీ హిందీ ఫిల్మ్ మేకర్స్ మాత్రం ఈమెకు వరుసగా ఆఫర్లు వచ్చారు. ఆశ్చర్యకరంగా రెండేళ్లలో దాదాపు డజను సినిమాల్లో రకుల్ ప్రీత్ సింగ్ నటించింది. బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ ఆఫర్లు ఇచ్చారు కానీ ప్రేక్షకులు మాత్రం ఈమెను పట్టించుకోలేదు. దాంతో తక్కువ సమయంలోనే హీరోయిన్‌గా అక్కడ కూడా ఆఫర్లు తగ్గి పోయాయి. రకుల్ ప్రీత్ సింగ్ సినిమాల్లో నటించడమే చాలా అరుదైన విషయంగా ప్రస్తుతం పరిస్థితులు ఉన్నాయి. సినిమాల్లో కనిపించినా కనిపించకున్నా సోషల్ మీడియాలో మాత్రం రకుల్ ప్రీత్ సింగ్ కి మంచి ఆధరణ ఉంది. అలాగే రకుల్ ప్రీత్ సింగ్ షేర్ చేసే ఫోటోలకు మంచి స్పందన ఉంటుంది. బాలీవుడ్ హీరోయిన్స్ ఫోటోలు సైతం రకుల్ అందమైన ఫోటోల ముందు దిగదుడుపు అన్నంత అందంగా రకుల్ ప్రీత్ సింగ్ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా 24 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా దీపావళి స్పెషల్ అన్నట్లుగా షేర్ చేసిన ఈ ఫోటోలకు మంచి స్పందన దక్కింది. దీపావళి దీపం వెలిగినట్లుగా చాలా అందంగా ఉన్నారు అంటూ రకుల్ కి ప్రశంసలు దక్కుతున్నాయి.రకుల్ ప్రీత్ సింగ్ ఈ ఫోటోల్లో కలర్ ఫుల్‌గా కనిపించడంతో పాటు, నెటిజన్స్ కళ్లు పెద్దవి చేసుకుని చూసే విధంగా క్లీ వేజ్ షో చేసింది. ఈ స్థాయిలో అందంగా కనిపించడం రకుల్ కి కొత్తేం కాదు. అయినా ఈ ఫోటోలు సోషల్ మీడియాలో సమ్‌థింగ్ స్పెషల్ అన్నట్లుగా నిలిచాయి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ ఫోటోలు చూసి అయినా ఫిల్మ్ మేకర్స్ రకుల్ కి సినిమాల్లో ఆఫర్లు ఇవ్వాలంటూ అభిమానులు కోరుకుంటున్నారు. కానీ ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ కి సినిమాల్లో తిరిగి బిజీ అయ్యే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు. ముందు ముందు అయినా రకుల్ మళ్లీ సినిమాలు, సిరీస్లు అంటూ నటనతో బిజీ అవ్వాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# 'సిటడెల్' సామ్.. బ్యూటీ ఇన్ బ్లాక్!!



స్టార్ హీరోయిన్ సమంత రీసెంట్ గా సిటడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఆ సిరీస్.. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ కూడా నటించిన ఆ సిరీస్.. హాలీవుడ్ సిటడెల్ స్పై యూనివర్స్ కు ఇండియన్ వెర్షన్ గా రూపొందింది. ఇప్పుడు మంచి వ్యూస్ అందుకుని దూసుకుపోతోంది! / అయితే సమంత సిరీస్ లో ఓ రేంజ్ లో ఆకట్టుకున్నారు. నార్మల్ సీన్స్ తో పాటు యాక్షన్ సీక్వెన్సుల్లో అదరగొట్టారు. తన టాలెంట్ ఏంటో మరోసారి చూపించారు. ప్రతీ సీన్ లో కూడా అద్భుతంగా నటించారు. ముఖ్యంగా తన పాత్ర హనీతో వెబ్ సిరీస్ కు ప్రాణం పోశారు. మయోసైటిస్ తో బాధపడుతున్న సమయంలో వచ్చిన ఈ ఆఫర్ ను వద్దని చెప్పినా సమంతపై మేకర్స్ పెట్టుకున్న హోప్స్ ను ఆమె వమ్ము చేయలేదు. అంతలా మెప్పించారు. ఇక సిటడెల్ ప్రమోషన్స్ లో సమంత వేరే లెవెల్ లో పాల్గొన్నారు. కొద్ది రోజుల పాటు ముంబైలోనే ఉండి అనేక ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఇన్ స్టాగ్రామ్ లో తన ఫ్యాన్స్ తో చిట్ చాట్స్ లో పాల్గొన్నారు. సిరీస్ కోసం ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నారు. మేకర్స్ నిర్వహించిన ఫోటో షూట్స్ లో పాల్గొని.. పిక్స్ ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో భాగంగా నిన్న బ్లాక్ డ్రెస్ లో మ్యాజిక్ చేసిన సామ్.. మరోసారి సందడి చేశారు. తాజాగా సమంత మరిన్ని పిక్స్ షేర్ చేశారు. అందులో సామ్ అదిరిపోయే పోజులతో మైమరపించారు. తన చూపులతోనే మైండ్ బ్లాక్ చేశారు. తన అందచందాలతో ఆకట్టుకున్నారు. వయ్యారాలు ఒలకబోస్తూ కేక పుట్టించారు. క్రేజీ హెయిర్ స్టైల్ తో మెప్పించారు. థైస్ షోతో నెట్టింటి హీట్ పుట్టించారు. తన గ్లామర్ పిక్చర్స్ తో అందరి దృష్టి తనవైపు తిప్పుకున్నారు. ప్రస్తుతం సామ్ కొత్త ఫోటోస్ తెగ చక్కర్లు కొడుతున్నాయి.దీంతో నెటిజన్లతో పాటు సమంత అభిమానులు రెస్పాండ్ అవుతున్నారు. పిక్స్ ను షేర్ చేస్తూ లైకుల వర్షం కురిపిస్తున్నారు. బ్యూటీ ఇన్ బ్లాక్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అందమే అసూయ పడేలా సామ్ ఉన్నారని అంటున్నారు. తన గ్లామర్ కు క్లీన్ బౌల్డ్ అయ్యామని చెబుతున్నారు. సిటడెల్ ను ఇప్పుడే చూశామని, సామ్ అదరగొట్టేశారని కొనియాడుతున్నారు. మరి అటు సిటడెల్.. ఇటు సామ్ కొత్త పిక్స్ ను మీరు చూశారా?

# బజార్ ఇండియాపై చురకత్తిలా పటౌడీ బ్యూటీ!

చురకత్తితో గుచ్చితో గుండెలోతుల్లోకి దిగాల్సిందే. చురకత్తి పదును అలాంటింది. మరి అందం అనే చురకత్తితో గుచ్చితే! ఆ గాయం పోటు ఇంకెంత లోతుగా వెళుతుందో చెప్పాల్సిన పనిలేదు. తాజాగా పటౌడీ వారసురాలు సారా అలీఖాన్ అలాంటి పోటుకే కుర్రాకారుని గురి చేస్తుంది. ఇదిగో అమ్మడిలా బజార్ ఇండియా కవర్ పేజీపై చెలరేగింది. పాల నురుగుల సౌందర్యం పై బ్లాక్ అండ్ బ్లాక్ దుస్తుల్లో తళుక్కున మెరిసింది. నలుపు రంగు ప్యాంట్ పై టాప్ లో మ్యాచింగ్ పీస్ దరించి క్లీవేజ్ బ్యూటీని హైలైట్ చేసింది. బ్యాక్ ను డిజైనర్ కోట్ తో కవర్ చేసింది. చేతిలో హ్యాండ్ బ్యాగ్ చైర్ పై కాలు చాపి స్టైలిష్ గా కెమెరాకి ఫోజులిచ్చింది. మరో పిక్ లో మోడ్రన్ బ్యూటీలో ఫోజులిచ్చింది. సారా హెయిర్ స్టైల్..మ్యాకప్ ఇతర అలంకరణ ప్రతీది మరింత అందంగా తీర్చిదిద్దాయి. సారా స్ట్రెయిట్ ఎటాకింగ్ కుర్ర కారు హృదయాలు ఛిద్రమవ్వడం ఖాయం. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక సారా అభిమానులు అమ్మడి అందాన్ని ఆకాశానికి ఎత్తకుండా ఉండలేకపోతున్నారు. లుక్స్ గార్జియస్...బ్యూటీఫుల్ లేడీ అంటూ తమదైన శైలిలో కామెంట్ల వర్షం గుప్పిస్తున్నారు. ఇక సారా కెరీర్ సంగతి చూస్తే బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లతో దూసుకుపోతున్నసంగతి తెలిసిందే. %-%గ్యాస్ లైట్%-..-%జర్ హట్ కే జర బచ్ కే%-..-%యే వతన్ మేరా వతన్%-% లాంటి విజయాలతో రెట్టింపు ఉత్సాహంలో ఉంది.ప్రస్తుతం అమ్మడి ఖాతాలో హిందీలోనే ఐదారు సినిమాలు రెడీగా ఉన్నాయి. అవన్నీ షూటింగ్ దశలో ఉన్నాయి. అవి గాక కొత్త ఛాన్సులు క్యూలో ఉన్నాయి. నటిగా డే బైడే షైన్ అవుతుంది. టాలీవుడ్ లో నూ లాంచ్ అవ్వాలని ప్రయత్నాలు చేస్తోంది. సరైన ఛాన్స్ వస్తే దూకడానికి సిద్ధంగానే ఉంది. ఇప్పటికే డాడ్ సైఫ్ అలీఖాన్ %-%దేవర%-%తో లాంచ్ అయిన సంగతి తెలిసిందే.

